




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 9, సెప్టెంబర్, 2025





## పోడు వ్యవసాయం
# గిరిజనుల హక్కు

- పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పండి
- పంటలను ధ్వసం చేసే చర్యలు మానుకోవాలి
- మళ్ళీ దుంపలు తినే స్థితికి తీసుకురాకండి
- సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పోడుపట్టాలు ఇవ్వాల్సిందే
- వలస ఆదివాసీల జిల్లా పౌరులుగా గుర్తించి ధ్రువపత్రాలు అందించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- బికెఎంయు, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం
- వేలాదిగా తరలివచ్చిన పోడురైతులు, వ్యవసాయ కార్మికులు

2లో

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- అనాదిగా పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, పెదాలు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ




2లో

## రైతులకు యూరియా పంపిణీలో
# పకడ్బందీ చర్యలు

ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్) : యూరియా పంపిణీలో క్యూ లైన్స్ తోపులాటలు లాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.గత కొద్ది రోజులుగా యూరియా పంపిణీలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 500 రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టారు.

- క్యూలైన్స్ తోపులాటలు లేకుండా రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ
- వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు
- ప్రభుత్వ చర్యలపై అన్నదాతల హర్షం

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..






- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- వచ్చే జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి
- గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు
- మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

7లో



2లో

## రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు కొనుగోలు చేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

స్వగృహ కార్పొరేషన్‌కు రూ. 87.41 కోట్ల ఆదాయం




## కదం తొక్కిన
# వ్యవసాయ కార్మికులు

- బి.కె.ఎం.యు ఆధ్వర్యంలో ప్రదర్శన, కలెక్టరేట్ వద్ద ధర్నా హామీలు అమలు చేయక పోతే పోరాట కార్యాచరణ ఫించన్ల పెంపు, మహాలక్ష్మిపథకం అమలు సత్వరమే చేపట్టాలి
- సి.పి.ఐ నేత బాగం హేమంతరావు

7లో



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : ఖమ్మంలో వ్యవసాయ కార్మికులు కదం తొక్కారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో తెచ్చిన సవరణలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం ( సి.పి.ఐ అనుబంధం) సోమవారం ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

## దేశ అభివృద్ధికి శాస్త్రవేత్తలు అవసరం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2లో

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) – దేశ అభివృద్ధికి, ప్రజల భవిష్యత్ పురోగతికి శాస్త్రవేత్తలు అవసరం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ కరకగూడెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల సమగ్ర పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు.



2లో

## ఏటీసీ ద్వారా విద్యార్థులకు
# ఉజ్వల భవిష్యత్తు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

# పోడు వ్యవసాయం గిరిజనుల హక్కు

మొదటి పేజీ తరువాయి




బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులోభాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా పోడుసాగుదారులు, వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మల్లి అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు పెదాలపై పాలకులు యుద్ధం ప్రకటించినట్లుగా స్పష్టమవుతోందని, ఈ చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడురైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైందికాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలి చెల్లించాలని, సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేనిపెదాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైదని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాలక్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరి చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి రామకృష్ణ, సాప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీలో పకడ్బంధీ చర్యలు

మొదటి పేజీ తరువాయి

రైతులకు ముందుగానే టోకెన్లు జారీ చేసి క్యూ లైన్లు లేకుండా తోపులాటలు వాగ్వివాదాలు లేకుండా యూరియా పంపిణీ సజావుగా సాగుతుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీ పై మంత్రి తుమ్మల ఆదేశాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ మొదటి రోజు ఎలాంటి ఆందోళనలు లేకుండా సజావుగా సాగుతుండటంతో అదే పద్ధతిలో పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జియో పాలిటిక్స్ వల్ల యూరియా ఇంపోర్ట్ లేకపోవడం ,దేశీయంగా ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేకపోవటం వల్ల తెలంగాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యూరియా సరఫరాలో కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఆగస్ట్ లో అదనంగా నలభై వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నామని ఇక మీదట ప్రతి రోజు పది వేల మెట్రిక్ టన్నుల యూరియా వివిధ కంపెనీలు సరఫరా చేసేలా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి తో యూరియా సరఫరా మెరుగు పడిందని మంత్రి తుమ్మల తెలిపారు.కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థంతో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కావాలని ఆందోళనలు చేసి రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం చేస్తున్నారని రైతులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. రైతులకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేశారు.

# ఏటీసీ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** – ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును బలోపాతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, ఏటీసీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఐటిఐలను ఆధునీకరించే క్రమంలో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిలో శిక్షణ పొందిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి వివిధ పరిశ్రమంలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు శిక్షణ కాలంలో కష్టపడి చదివి సంపూర్ణ నైపుణ్యాన్ని పొందాలని, వారికి కావలసిన పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఐటిఐ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు పరికరాలు కల్పించాలని దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ 11వ ఎన్ సి సి ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్ సిసి క్యాంపును సందర్శించారు. ఈ ఎన్ సి సి క్యాంపు 17వ తారీఖు వరకు పది రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 700 మందితో ఈ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర, క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవులను కలిసి క్యాంపు వివరాలు, శిక్షణ, శిక్షణానంతరం ఉద్యోగ అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్యాంపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం మరియు దేశ సేవ వంటి విలువలు పెరుగుతాయన్నారు. జిల్లాలో రథం గుట్ట వంటి సహజ సౌందర్య ప్రదేశాలను ఎన్సిసి అడ్వెంచర్ క్యాంపులకు వినియోగించుకోవచ్చని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగంలో మరింత ప్రాధాన్యతను పొందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు ఐటిఐ సూపరిండెంట్ జ్యోతిరాణి, ఏటీవోలు జీ.వీ కృష్ణారావు, వేణుగోపాల్, ఏటీసీ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి శాస్త్రవేత్తలు అవసరం

మొదటి పేజీ తరువాయి







కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అవ్వాలని తమ అభిలాషను తెలియజేయగా, కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యసాధనతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే దిశగా చదువుకోవడం, పరిశోధనలు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే ఆవిష్కరణలు, పరిశోధనలు చేయగలిగే శాస్త్రవేత్తలు దేశానికి ఎంతో అవసరమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తరువాత కలెక్టర్ డైనింగ్ హాల్ పరిశీలించి అక్కడ దోమలు, ఈగలు లోపలికి ప్రవేశించకుండా మెష్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే కూరగాయలు, పెరుగు తదితర పదార్థాలు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేయాలన్న సిబ్బంది అభ్యర్థనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకుంటూ చదువు కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌గా గుర్తింపు పొందాయని, ఆ ప్రతిష్టను నిలబెట్టే విధంగా అధికారులు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన క్రీడా సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలు, ఉన్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ భాస్కరాచారి, ఉపాధ్యాయులు నయనాదేవి, చంచల్, అనిత, స్టాఫ్ నర్స్ రాధిక, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు కొనుగోలు చేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** : రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన జలజ టౌన్ షిప్ విక్రయ ప్రక్రియ సోమవారం నాడు ముగిసింది. ఈ సుమారు 9.5 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్లుగా నిర్మించిన ఈ టౌన్ షిప్ ను తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకార గృహ నిర్మాణ సంఘం రూ. 87.41 కోట్ల కు కొనుగోలు చేసిందని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఈ టౌన్ షిప్ విక్రయానికి సంబంధించి రెండు నెలల క్రితం నోటిఫికేషన్ ద్వారా ఆసక్తి ఉన్న ఉద్యోగ సహకార సంఘాలు, బిల్డర్లు, డెవలపర్స్ ఇతరత్రా గ్రూప్ హౌసింగ్ పై ఆసక్తి ఉన్న సంస్థల నుంచి రూ. 5 కోట్ల ఇఎండి గా నిర్ధారిస్తూ దరఖాస్తులను ఆహ్వానించారు. చదరపు గజానికి నామమాత్రంగా రూ. 1150/– ధరను నిర్ధారించి, ఒకటి కంటే సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన పక్షంలో లాటరీ ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. అధికారుల సమక్షంలో సోమవారం నాడు ఖమ్మం జలజ టౌన్ షిప్ లో నిర్వ హించిన ప్రక్రియలో నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారికి కేటాయించినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ తెలిపారు. ప్రస్తుత ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని పోలేపల్లిలో నిర్మించిన ఈ ప్రాజెక్టులో 576 ఫ్లాట్లు అసంపూర్తిగా ఉన్నాయని, వీటి నిర్మాణం పూర్తి అయితే ఈ టౌన్ షిప్ ఖమ్మం లో ఒక ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని ఆయన పేర్కొన్నారు.

# నేడు సిపిఐ అగ్రనేత సురవరం సంస్మరణ సభ

### హాజరుకానున్న వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నేతలు



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి జిల్లా స్థాయి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నాయకులను, ప్రజాప్రతినిధులను సంస్మరణ సభకు ఆహ్వానించామని తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సభకు జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని సాబీర్ కోరారు.

# చిన్నారి వైద్యానికి చేయూత

### మానవత్వం చాటుకున్న పొంగులేటి క్యాంప్ శ్రేణులు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతు కొత్తగూడెంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ చిన్నారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ శ్రేణులు, ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన స్పందించారు. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండలం నాగారం కాలనీ చెందిన కేసోజు కృష్ణమాచారి రేవతి దంపతుల కుమార్తె జ్ఞాన్విక తీవ్ర అనారోగ్యం పాలై శ్వాసకి సంబంధించిన ఇబ్బంది



ఎదురవడటంతో చిన్నారి చికిత్సకు రోజుకు రూ 1 లక్ష ఖర్చు అవుతుందన్న విషయం పాల్వంచ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన చీకటి కార్తీక్ ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన అధ్యక్షులు జోగు ప్రదీప్ మరికొందరు కలిసి తక్షణ సహాయంగా రూ 30వేలు అందించి, త్వరలోనే వీలైనంత ఎక్కువ ఆర్థికసాయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, నరేందర్, నాగారం ఉపసర్పంచ్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలకు రావాలని జిల్లా ఎస్పీకి ఆహ్వానం

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)-** ఈ నెల 14వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షామియుద్దీన్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను సోమవారం అందజేశారు. కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్పీకి పోటీల గురించి వివరించి పోటీల ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందులో భాగంగా జిల్లాలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంలో జిల్లా స్థాయి ఎంకరేజ్మెంట్ బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జెల్లారాజేష్, కెడం లారెన్స్ లు ఎస్పీ ని కలిసిన వారిలో ఉన్నారు.

# అంధకారంలో గిరిజన గ్రామాలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని గ్రామపంచాయతీలలో వీధిలైట్లు లేక గిరిజన గ్రామాలు అంధకారం తో ఉన్నాయని, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి. ప్రసాద్ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్చార్జిలే పంచాయతీలకు బాసులు కావడం మూలాన ,పలు గ్రామపంచాయతీలలో వీధిలైట్లు లేవన్నారు. వర్షాకాలం కావడంతో పాములు, ఇతర విషపురుగులు గ్రామాల పుర వీధులలో, స్వైర విహారం చేస్తున్నాయని , ఎప్పుడు ఏమి జరుగుతుందోనని, భయాందోళనలతో ప్రజలు కాలం వెలదీస్తున్నారన్నారు. అధికారులు స్పందించి, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.అధికారులు తక్షణమే స్పందించి, గ్రామపంచాయతీలలోవీధి దీపాలు ఏర్పాటు చేయాలని, లేనియెడల ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు





**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సందడి వాతావరణంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి కేక్ తినిపిస్తూ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, పీఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, మోకాళ్ల పోశాలు, ఇస్లావత్ రెడ్యానాయక్, మధురెడ్డి, భద్రు, బండ్ల రజినీ, మహాలక్ష్మి, సరిత, చంద్రకళ, కాలే ప్రసాద్, నర్సింగ్ లక్ష్మయ్య, ఊకోజీ ఉదయ్, తిరుపతి, బొడ్డు అశోక్, భూక్యా సర్దార్, బానోత్ రవి, రాందాస్, ముచ్చా సుధాకర్, హనుమంతు, శ్యామ్, మూడ్ గణేష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

### ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో ఐఎన్ టియుసి యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాసు, భూక్య నాగేశ్వరరావు, అశోక్, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్ కమిటీ మెంబర్స్, క్యాంటీన్ కమిటీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన ఖాజా గౌస్ మొయినుద్దీన్

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్, ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య వేడుక వద్దకు విచ్చేయగా ఖాజా గౌస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే తో కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న గొప్ప నాయకుడు కోరం కనకయ్య అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్.కృష్ణ, కమల్ కోరి, అప్పారావు, అఫ్జర్, అక్తర్, సైదులు, ఇల్లందు యువజన మాజీ అధ్యక్షులు పరె శ్రీనివాస్, ఇబ్రహీం, ఆటో యూనియన్ నేతలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే కోరం జన్మదిన వేడుకలు





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** ఇల్లందు పట్టణంలోని ఆంబజార్లో గల 17,18వార్డు నెహ్రూచౌక్ సెంటర్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు సోమవారం ఉదయం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరైన ఎమ్మెల్యేతో నాగేశ్వరరావు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, వ్యాపారులు నాపై చూపుతున్న ప్రేమాభిమానాలు నాకు మరింత సేవాతపనను పెంచుతున్నాయన్నారు. పొద్దుటూరి నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో చేస్తున్న ఈ వేడుకలు నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వహస్తాలతో 50మంది పేదమహిళా సోదరీమణులకు చీరలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పొద్దుటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేడుకల వేదిక ఆనందోత్సాహాలతో, శుభాకాంక్షలతో కిక్కిరిసిపోయింది. ప్రజలమధ్య ఎల్లప్పుడూ ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తున్న నాయకుడిగా కోరం కనకయ్యకు భగవంతుడు దీర్ఘాయుష్షు ప్రసాదించి మరింత ప్రజాసేవలో ఉండేలా చూడాలని ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు పొద్దుటూరు నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, జిల్లా నాయకులు కోరం సురేందర్, చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ దానియేల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మండల రాము, శ్రీహరిహరక్షేత్రం దేవాలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, పింగళి నరేష్, సింగరేణి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జుగల్ కిషోర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు అర్వపల్లి రాధాకృష్ణ, కందెరమేష్, నరేంద్రుల అను, యెలుగూరి మల్లికార్జున్, తాటిపల్లి సుబ్బారావు, సైఫా రాజశేఖర్, యెలుగూరి మధుబాబు, అయితా శ్రీనివాస్, చందా భద్రం, కుమార్, పుల్లూరు సతీష్, ఆకుల సతీష్, గందే సురేష్, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### జె కే కాలనీ గ్రంథాలయంలో"

# నా పుస్తకము నా కథ " థీమ్

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఆదేశాలు మేరకు స్థానిక జేకే కాలనీ గ్రంథాలయంలో నా పుస్తకం నా కథ థీమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పఠనా ఆసక్తిని పెంచడం కోసం సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల ఇల్లందు 8 క్లాస్ తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్ని స్థానిక శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి "నా పుస్తకం నా కథ " రీడింగ్ ఛాంపియన్ సందర్భంగా తీసుకొని వెళ్లి గ్రంథాలయంలో పుస్తకాలు కథల్ని విద్యార్థులు 40 నిమిషాల పాటు అధ్యయనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాఖ గ్రంథాలయం అధికారిని రుక్మిణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రెటరీ ఏ శ్రీనివాసరావు, సీనియర్ తెలుగు పండిట్ జోష్ణ లావణ్య , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 9, సెప్టెంబర్, 2025

# అంకిత సేవకు అరుదైన గౌరవం - ఆశ వర్క్ సోయం జయమ్మ





**పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్) –** ఉత్తమ సేవ ఆశ వర్కర్ అవార్డు పురస్కరించుకొని సోయం జయమ్మ, సిఓ నాగమణికి జివిఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ డాక్టర్ బి. హరీష్ చిరు సన్మానంతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. పాల్వంచ మండలం గుడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా ఆశ వర్కర్ సర్వీస్లు అందిస్తున్న సోయం జయమ్మకి ఫ్రంట్ లైన్ వారియర్ అస్పిరేషనల్ డిస్టిక్ అండ్ బ్లాక్ ప్రోగ్రామ్ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా ఆశ అవార్డు అందుకోవటం చాలా గౌరవప్రదమన్నారు. గతంలో కరోనా టైంలో కూడా ఉత్తమ సేవ అవార్డులు మన గుడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందించిన వైద్య సేవలకు గుర్తింపు మీ అంకిత భావంతో చేసిన కృషి వైద్యసేవలు, గ్రామీణ ప్రాంతం ప్రజలకు మెరుగైన వైద్య సేవ సౌకర్యాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. హరీష్, ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ, కోరేం రమేష్, నాగమణి, ఆశ వర్కర్ సోయం జయమ్మ, సంధ్య, సోడే మధు, వంశీ, సందీప్, గణేష్, రాధా, అచ్చమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్టాప్ సిబ్బంది సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రయివేటు ఆసుపత్రుల తనిఖీలు







**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అశ్వారావుపేట పట్టణంలోని కీర్తి ఫార్మసీ స్టోర్, దత్తసాయి రమ్యశ్రీ ల్యాబ్, ఏ టు జడ్ ఫార్మసీ తో ఆర్.ఎం.పి ప్రాక్టీస్, చిన్నారి హిస్పిటల్, ఆర్.ఎం.పి గౌస్ హాస్పిటల్స్ లను అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధిక మోతాదులో మందులు వాడాడడానికి అనుమతి లేదని, వీరు కేవలం ఫస్ట్ ఎయిడ్ చికిత్స, సూచనలు, సలహాలు మాత్రమే ఇవ్వాలనీ, ఎటువంటి మందులు సూచించడం చెయ్యరాదని, తెలియజేశారు. ప్రభుత్వ సూచనలు బేఖాతారు చేసిన యెడల శాఖ పరమైన చర్యలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సిఫార్సు చేయడం జరుగుతుందనీ హెచ్చరించారు. అనంతరం ఎస్.కె హుసైన్ కు ఆర్.ఎం.పి,చికిత్స చేయటం వలన అనారోగ్యం పాలవడం జరగగా వారి కుటుంబ సభ్యులను విచారించి తగు సమాచారాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ మోహన్,డాక్టర్ రాందాస్ మెడికల్ ఆఫీసర్ పీహెచ్సి అశ్వారావుపేట,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలి

### ఆదివాసి ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### ఆదివాసి సంఘాల డిమాండ్



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో కొమరం భీం ప్రాంగణంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ముందుగా కొమరం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసి సంఘాల నాయకులు ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ లంబాడాలు ఎస్టీలు కాదని 1976 సంవత్సరంలో కేవలం విద్య కోసం మాత్రమే ఐదు సంవత్సరాల ప్రాతిపదికన కలపడం జరిగిందని, అంతేగాని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కాదన్నారు. జాతి ప్రయోజనాల కోసం ఆదివాసి ప్రజాప్రతినిధులు సుప్రీంకోర్టులో కేసు వేసిన మాజీ ఎంపీ సోయం బాబురావుని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని లంబాడాలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించాలని బ్లాక్మెయిల్ చేయాలని చూస్తే, ఆదివాసి సమాజం ఊరుకోదని హెచ్చరించారు. లంబాడాలకు ఎలాంటి చట్టబద్ధత లేదని ఎస్టి జాబితాలో కొనసాగుతూ ఆదివాసి రిజర్వేషన్లను అక్రమంగా అనుభవిస్తున్నారని అన్నారు. ఆదివాసీలకు అందాల్సిన రిజర్వేషన్లను చోరీ చేస్తూ ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారన్నారు. చట్టబద్ధత ఉంటే సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టాలి అంతేగాని తమ నాయకులపై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తంబళ్ల రవి, పాయం దుర్గారావు, బండారి సూర్యనారాయణ, సున్నం శ్రీను, కారం రత్నా కుమారి, సంగా కృష్ణ, పూనేం వెంకటస్వామి, యట్ల శివ, మంగారావు, వాసం వెంకటేశ్వర్లు, సోయం రామూర్తి, మడకం వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మండల ప్రజావాణి కార్యక్రమం

### ప్రజావాణిలో ఇందిరమ్మ గృహాలు, రెవెన్యూ పలు సమస్యలపై వినతులు

### పలు శాఖ అధికారులు డుమ్మా





**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–** మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం మొదటిసారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 14 మంది వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నట్లు తహసిల్దార్ మణిధర్ తెలియచేశారు. ఫిర్యాదాలలో ఎక్కువ శాతం నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు కాలేదని, వివిధ గ్రామాల నుండి దరఖాస్తులు అందజేశారు. అలానే భూ సమస్యలు, అంతర్గత రహదారులు, స్మశాన వాటిక రహదారి భూ అక్రమణా, పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ లేక మండల కేంద్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పలు సమస్యలపై మండల పరిధిలో మారుమూల ఏజెన్సీ గ్రామాల నుండి ప్రజావాణి కి హాజరై సమస్యలపై వినతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు ఎంపీడీవో, ఎంఈఓ, హాజరయ్యారు. వివిధ సమస్యలపై దరఖాస్తు అందజేసిన ఫిర్యాదు ఫిర్యాదుదారులకు వెంటనే ప్రజావాణి వెబ్సైట్లో నమోదు నమోదు చేసి రసీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, సంకీర్తన, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల, అగ్రికల్చరల్, ఆటవి, ఎన్ఆర్ఈజీఎస్, హౌసింగ్, హాజరు కాగా, రోడ్ల భవనాలు, పశుసంవర్ధక, విద్యుత్, వెలుగు, కాలేదని తెలియజేశారు. ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖ అధికారులు తప్పక హాజరుకావాలని తహసిల్దార్ మణిధర్ తెలియచేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడుగా సింగరేణి లెక్కల టీచర్ శ్రీనివాసరావు

### ఇల్లందు జీఎం కృష్ణయ్య అభినందన



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ చేతులమీదుగా జేకే సింగరేణి పాఠశాల లెక్కల మాస్టారు బి.శ్రీనివాసరావు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు సోమవారం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జియం వి.కృష్ణయ్య లెక్కల మాస్టర్ బి.శ్రీనివాసరావును అభినందిచారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సింగరేణి పాఠశాల ఇల్లందు నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా శ్రీనివాసరావు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాగే మిగితా ఉపాధ్యాయలు సింగరేణి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అనతరం బి.శ్రీనివాసరావుని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి జీఎం శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఉత్తమ బోధకులుగా నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్యాంప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు నరసమ్మ, సీతామాలక్ష్మి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మాల విద్యార్థులను అణిచివేసే 99 జీవోను రద్దు చేయాలి

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన మాల మహానాడు నేతలు




**ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)–** మాల విద్యార్థులను అణిచివేసే జీవో నెంబర్ 99ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఇల్లందు నాయకులు నియోజకవర్గం క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ మాల మానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆదేశాల మేరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ చూపి అణిచి వేస్తున్న తీరు జీవో 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని, ఎస్సీ వర్గీకరణ జీవో 99 తక్షణమే ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 99 వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు 22 నుంచి తగ్గించాలని, అదేవిధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారిని సహించదులేదని హెచ్చరించారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేముల సాల్మన్, ఉపాధ్యక్షులు మలిపెద్ది కమలాకర్, కార్యదర్శి అబ్బూరి సునీల్, చెన్నమల రామకృష్ణ, మంద శ్యామ్, నాయకులు మేడిపల్లి బాబురావు, పిజె సుందరం, తోకల సృజన్, దామల నవీన్, సాధన పల్లి క్రాంతి, సంతోష్, నీలం సునీల్ బాబు, గుడిపల్లి శ్రీను, అంబోజు వెంకట్, వేమూరి రాజు, రుంజ కుమార్, గూడ సుజిత్, సామేల్, లక్కా అఖిల్, సుదర్శన్, చిరంజీవి, పిల్లి స్వామి దాస్, బియ్యాన్ని విజయ్ కుమార్, బియ్యాని శోభ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి వితరణ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని బొల్లోరిగూడెంలో గల ప్రభుత్వ శాఖ గ్రంథాలయానికి కె.ఆర్.కె శర్మ జ్ఞాపకార్థం వారి కూతురు కె.రాధ, కె.టీ.పి.ఎస్ అసిస్టెంట్ ఎకౌంట్స్ ఆఫీసర్, కృష్ణ మోహన్ ఆంగ్ల ఉపాధ్యాయులు బొల్లోరిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ 10 వేల విలువగల పుస్తకాలు అందచేశారు. పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసారు. రానున్న ఉద్యోగ నోటిఫికేషన్ లకు దాతలు అందించిన పుస్తకాలు వినియోగించుకొని ఉద్యోగాలు పొందాలని సూచించారు. గ్రంథాలయంలో ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసురావలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని లైబ్రేరియన్ ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మంగమ్మ ఒక మంచి పుస్తకం మీ జీవితాన్ని మార్చుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు జి.రత్నకుమారి, బి.ప్రతిమ, నాగరాజు, నాయకాలు ఉపేందర్, ఈశ్వరీ, మురళీనాయక్, గ్రంథపాలకుడు మధుబాబు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రియాస్ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన డాక్టర్ కాపా చంద్రకళ

వైరా రూరల్(సూర్య న్యూస్):–






వైరాలోని వాసవి కన్యక పరమేశ్వర కళ్యాణ మండపం ఎదురుగా ప్రియాస్ బ్యూటీ పార్లర్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా చంద్రకళ సోమవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యూటీషియన్లో నిష్ణాతులైన మెండం ప్రియాంక వైరాతో పాటు చుట్టుపక్క గ్రామ ప్రజలకు బ్యూటీషియన్ సేవలు అందుబాటులో తీసుకురావడం సంతోషకరమని అన్నారు. అనంతరం బ్యూటీషియన్ మెండం ప్రియాంక మాట్లాడుతూ ఫేషియల్ మేకప్ ,ఫంక్షన్ల మేకప్, బ్రయిడల్ మేకప్ ,మెహందీ, పిగ్మెంటేషన్, హెయిర్ వాష్, హెయిర్ కలరింగ్ వంటి సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని ,ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొంతు సమత, మాజీ కౌన్సిలర్లు మాదినేని సునీత ,మరికంటి డేడి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇనగాల. కనకా చారి ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :



సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ కి చెందిన ఇనగాల. కనకా చారి ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి నందు చికిత్స చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఏదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి, బద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజున ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

మధిర, సూర్య మేజర్ న్యూస్:





వేమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి – స్రవంతి రెడ్డి ల కుమారుడు రేణుశ్రీ రెడ్డి తమ్ముడు ఉత్తేజ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకులు, స్వీట్లు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి మాట్లాడుతూ అన్నదానం ఏర్పాటుచేసిన వెంకటేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తేజ్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులు అరెస్ట్

ఖమ్మం (సూర్య బ్యూరో) :

వరుస దొంగతనాల కు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టూ టౌన్ సి. ఐ బాలకృష్ణ తెలిపారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తన సిబ్బందితో కొత్త బస్టాండ్ వెనుక వైపు గల ఎన్నెస్పి రోడ్ నందు వాహనాలను తనిఖీ చేస్తువుండగా, ఇద్దరు వ్యక్తులు ఒక బైక్ పై ఎన్నెస్పి రోడ్ వైపు నుండి కొత్త బస్టాండ్ వైపు వస్తూ, పోలీస్ వారిని చూసి తప్పించుకు వెళ్ళే ప్రయత్నం చేయగా, అనుమానం తో వారిని పట్టుకోని, వారివద్ద నున్న బ్యాగ్ ను చెక్ చేయగా దొంగిలించిన బంగారు వెండి వస్తువుల తో పట్టుబడ్డారు అని వారి పేర్లు,1. చల్లా వెంకటేశ్వర్లు, కార్ డ్రైవర్ , ముస్తఫానగర్, ఖమ్మం అన్నపరెడ్డిపల్లి గ్రామం. 2. దేవనబోయిన మహేష్ బారు, బట్టల షాప్ సిల్స్ మాన్ శ్రీరామ్ నగర్ కాలని, భద్రాచలం అని తెలిపారు.

దొంగతనాలకు పాల్పడిన ముఖ్య మైన కేసుల వివరాలు:



.14.5.2024 న సాయంత్రం 7 గంటల సమయం లో ఖమ్మం బైపాస్ రోడ్ కొత్త బస్ స్టాండ్ వద్ద నుండి ఒక ఆడమనిషి ఆర్.ఆర్. స్కూల్ వైపు నడుస్తూ వెళ్ళుచుండగా, బైక్ పైన వచ్చి ఆమె మేడలో వున్న బంగారు చైన్ ను లాక్కొని పారిపోవడం జరిగిందన్నారు. 12-03-2025 న రాత్రి సమయం లో స్వాతి పై రోటరీ నగర్ నందు తిరుగుచు ఒక తాళం వేసిన ఇంటి డోర్ తాళం పగల గొట్టి లోనికి ప్రవేశించి బంగారు వస్తువులను దొంగిలిచుకొని పోయారన్నారు. 08-04-2025 న సాయంత్రం 7.30 గంటల సమయం లో ఖమ్మం మామిళ్ళ గూడెం లో బైక్ పై వెళ్ళుదు. వి.వి.సిఫంక్షన్ హాల్ సమీపం లో ఒక ఆడ మనిషి చీకట్లో నడుస్తూ పోతుండగా, ఆమె మేడలో గొలుసు లాక్కొని పారిపోయారన్నారు..04-07-2025 న పగలు బైక్ పై ఖమ్మం బై పాస్ రోడ్ లోని బ్యాంకు కాలని లో ఒక ఇంటి తాళం పగలగొట్టి బంగారపు వస్తువులు దొంగిలింవారన్నారు

5. తేది. 27-07-2025 న రాత్రి బైక్ పై ఖమ్మం. కృష్ణవేణి స్కూల్ రోడ్



సహకారనగర్ లో ఇంటిలోకి ప్రవేశించి రెండు బీరువాల తాళాలు పగలగొట్టి దానిలో ఉన్న, వెండి వస్తువులు దొంగిలించినారు. 6. తేది. 08-02-2025 న రాత్రి సంబానీ నగర్ లో ఒక ఇంటిలోకి ప్రవేశించి బంగారు మరియు వెండి వస్తువులు దొంగిలించినారు. 7. తేది. 03-05-2025 న రాత్రి ఖమ్మం సంబాని నగర్ నందు ఒక తాళం వేసిన ఇంటి లోకి ప్రవేశించి బంగారు మరియు వెండి వస్తువులు దొంగిలించినారు. వీటితో పాటు ఖమ్మం 1 టౌన్ (5), ఖమ్మం అర్బన్ (4), ఖమ్మం రూరల్(2) బోనకల్ (2), కామేపల్లి(1) వెంసూర్(1), ఏన్కూర్(1), సత్తుపల్లి(1)కొత్త గూడెం 3 టౌన్ (1) పోలీస్ స్టేషన్ల పరిదిలో మొత్తం (26) దొంగతనాలకు పాల్పడినారు.

రికవరీ చేసిన వస్తువులు:



.రెండు బంగారు నాను త్రాడులు 45 గ్రాములు.రెండు బంగారు గాజులు– 22.గ్రాములు ,రెండు బంగారు చైన్స్, రెండు బంగారు రింగులు –40 గ్రాములు, నాలుగు జతల చెవి దిద్దులు–22 గ్రాములు,వెండి ప్లేట్– 500 గ్రాములురెండు మోటార్ సైకిల్స్ ఒక స్కూటీ,,32 ఇంచల సోని కలర్ టి.వి నాలుగు సౌండ్ బాక్స్ లు.మొత్తం బంగారు వస్తువులు 127 గ్రాములు, విలువ (13) లక్షలు, వెండి 500 గ్రాములు విలువ 65 వేలు, టి.వి సౌండ్ బాక్స్ లు విలువ 35 వేలు, మూడు మోటార్ సైకిల్స్ విలువ 2 లక్షలు, మొత్తం (16) లక్షల విలువైన వస్తువులను స్వాదీన పర్చుకొన్నట్లు తెలిపారు.

# కార్మికులకు 20,వేలు ఇవ్వాలి

**– చలో ప్రజాభవన్ కు వ్యక్తిగత దరఖాస్తులు తరలిరావాలి.**

**– పి యస్ సి డబ్ల్యు యు కొత్తగూడెం రిజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్.**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:




కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో , ఈనెల 12న చలో ప్రజా భవన్ కార్యక్రమం కరపత్రలతో జె వి ఆర్ సింగరేణి పిఓ కార్యలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లతో ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రక్ట్ వర్కర్స్ యూనియన్ (పి యస్ సి డబ్ల్యు యు) కొత్తగూడెం రిజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పాల్గొని% మాట్లాడుతూ, తెలంగాణ లో సింగరేణిలో పర్మినెంట్ కార్మికులు 40, వేల మంది ఉండగా, కాంట్రాక్టు కార్మికులు 30 వేల మంది 56 డిపార్మెంట్లలో పనిచేస్తున్నారని అన్నారు. ఒక్క పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో, 10, మంది కాంట్రాక్టు కార్మికులతో పని చేయించుకుంటున్నారని తక్కువ వేతనాలు ఇవ్వడం మూలానే ఇయ్యాల సింగరేణిలో లాభాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈ లాభాలలో పోయిన సంవత్సరం 5000 రూపాయలు మాత్రమే కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చారని, ఈ వార్షిక లాభాలలో 20వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాలుగా కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులనే జితాలు పెంచుతున్న అని రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారని 20 నెలలు దాటినా ఈ హామీ అమలు కాలేదన్నారు. ఈ హామీల అమలు కొరకు, ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం మీద ఒత్తిడి పెంచేందుకు కాంట్రాక్టు కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులతో ఈ నెల 12న హైదరాబాదులోని చలో ప్రజాభవన్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి,నాగార్జున నరసింహారావు పెద్దిరాజు కళావతి భారతమ్మ కృష్ణవేణి శిరీష శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



ఎస్సీ వర్గీకరణ లో మాల సామాజిక వర్గానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి సిద్ధమైన మాలమహానాడు నాయకులను సోమవారం పోలీసు వారు ముందస్తుగా అరెస్ట్ చేశారు. వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ చేసిన వారిలో మాల మహానాడు నాయకులు పిల్లి మల్లిఖార్జున రావు, కోపల్లి రత్తయ్య, కరిపెడ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు వై. ప్రభాకర్ కు ఘన సన్మానం

మధిర, సూర్య మేజర్ న్యూస్:





జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా గౌరవ పురస్కారం అందుకున్న ఎంఈఓ, టీవీఎం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వై ప్రభాకర్ ని సోమవారం మధిర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ బోనగిరి నారాయణరావు, వనజ ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి ప్రగతి విద్యా సంస్థ కరస్పాండెంట్ వెదురు వెంకటరెడ్డి తోపాటు విద్యాసంస్థల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోక్సో కేసుల్లో నేరస్తులకు తప్పించుకునే అవకాశం లేదు

## -అడిషనల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు




ఖమ్మం (సూర్య బ్యూరో):
పోక్సో కేసుల్లో నేరస్థులకు తప్పించుకునే అవకాశం లేదని అడిషనల్ డీజీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో భరోసా కన్వెర్జెన్సీ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్లో జరిగింది. ముఖ్యతిధిగా మొదటి అదనపు జిల్లా జడ్జి కె.ఉమాదేవి హాజరై భాదితులకు భరోసా, నష్టపరిహారం, పునరావాసం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ..18 ఏళ్లలోపు పిల్లలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి బలమైన చట్టంగా పోక్సో యాక్ట్ రూపొందించబడిందని అన్నారు. ఈ చట్టం కింద నమోదైన నేరాలు బాధితుల మరియు నిందితుల మధ్య రాజీ పడే అవకాశం లేదు కాబట్టిబాధితులు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని అన్నారు.బాధితులు ఫిర్యాదు చేస్తే నిందితులకు కఠిన శిక్షలు పడి బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. %ాజూా% చట్టం కింద లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి గౌరవ న్యాయస్థానం



కఠినమైన జైలు శిక్షలు విధిస్తారని, కొన్నిసార్లు జీవిత ఖైదు వరకు శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. అదేవిదంగా భాదితులకు ప్రభుత్వం భరోసా, నష్టపరిహారం, పునరావాసం, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. సమావేశంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ శ్రీధర్. డీసీపీవో విష్ణువందన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతీరాణి, విద్య శాఖ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, వైద్య శాఖ, భరోసా సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# రోకటి సురేష్ జీవితం ఆదర్శవంతం

## -సురేష్ చిరస్మరణీయుడు



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్
మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఆకుల గాం ధీ సంతాపం రాజకీ యాలకు అతీతం గా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసిన రోకటి సురేష్ జీవితం ఆదర్శవంతమైందని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ పేర్కొన్నారుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ సోమవారం మృతి చెందగా ఆయనపార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఈసందర్భంగా గాంధీ మాట్లాడుతూ.... ఆదర్శవంతమైన రాజకీయ జీవితాన్ని కొనసాగించి,పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం మనందరం కలిసి పని చేయడం ద్వారానేసురేషకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని వివరించారు సురేష్ పేదలు బడుగు వర్గాలకుచేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. సురేష్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు శీలంశెట్టి వీరభద్రం,సీపీఐ కొనిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు,సీపీఎం నాయకులు యాస సురేష్,సంఘం జిల్లా నాయకులు బాలిశెట్టి సుందర్ రాజు, భూపతి శ్రీనివాసరావు గోపిశెట్టి వెంకటేశ్వరరావు , పా పిన్నిజనార్ధన్ రావు,గడల నరేందర్ నాయుడు తదితరులు ఉన్నారు మొదట దివంగత సురేష్ సతీమణి శిరీష కుమారుడు రేవంత్ కుమార్ కూతురు పూజిత లతోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు



# మద్యం తాగి డ్రైవ్ చేయకండి ప్రమాదాలకు గురికాకండి.

## - డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై రామారావు.






వైరా రూరల్(సూర్య న్యూస్):-
మద్యం తాగి వాహనాలు నడపకండి ప్రమాదాలకు గురికాకండి అని వైరా మండల ఎస్సై పుష్పాల రామారావు అన్నారు.సోమవారం వైరా పోలీస్ స్టేషన్ నందు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి ఎస్ఐ రామారావు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహ నాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆ ప్రమాదాల వల్ల ఎంత నష్టం జరుగుతోందొ ఒకసారి ఆలోచించండి ,ఏదైనా జరిగితే మీ కుటుంబం ఎలాంటి నష్టపోతాదో అదే విధంగా ప్రమా దంలో ఎదుటి వారికి కూడా ఏదైనా జరిగితే వారి కుటుం బం ఎంత నష్టపోతుందో ఆలోచించాలి ,మద్యం తాగి డ్రైవ్ చేయొ ద్దు అని ఆయన వారికి సూచించారు, ఇటీవల కాలంలో మద్యం మత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని జరిమానా చెల్లించే విధంగా లోకదాలతో పరిష్కరించుకునేందుకు మధిర పంపించడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు తోలే టప్పుడు జాగ్రత్తలు పాటించాలని జాగ్రత్తలు లేకపోతే జరిగే ప్రమా దాల వల్ల మనం ఎంతో నష్టపోతామని ఎస్సై రామారావు తెలిపారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా జిల్లా నేత హరీష్ చంద్ర జన్మదిన వేడుకలు





ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్
సెప్టెంబర్ 8 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి అదహాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా ముందుగా కార్యాలయంలోని అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచారు, టీడీపీ జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వయంగా చరవాణి ద్వారా హరీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి పుట్టినరోజు సందర్భంగా కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మంద వెంకటనారాయణ,పారిస్ వెంకన్న, మహిళ నాయకురాలు రాజ రాజేశ్వరి, మందపల్లి రజిని, చింతనిప్పు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, ఒర్సు కృష్ణ, మీగడ రామారావు, నాగండ్ల లక్ష్మణ్, సున్న నవీన్, కన్నెటి పృథ్వీ, బోడపూడి రవి, మన్నే శ్రీనివాసరావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# తరుణం మించిపోతుంది యూరియా అందించండి

## - వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులు నిరసన



వైరా సూర్య ఆర్సిః-
వరి నాట్లు వేసి ఏభై,అరవై రోజులు అవుతుంది అని తరుణం మించి పోతుంది యూరియా వరి పంటకు అందించకపోతే దిగుబడిపై ప్రభావం చూపి రైతులు నష్టపోయే అవకాశం ఉందని తక్షణమే యూరియా అందించాలి అని సోమవారం వైరా మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ యూరియా అందుబాటులోకి వచ్చింది అని ప్రకటనలు చూసి రైతులు తెల్లవారుజామున నుంచి సొసైటి గోదాములు, యూరియా సరఫరా కేంద్రాలు వద్ద క్యూ కడుతున్నారు అని అన్నారు.

వారానికి ఒకసారి యూరియా సరఫరా చేయుడం తో ఇప్పటి వరకు కొందరు రైతులకు ఒక యూరియా బస్తా లభించక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, వ్యవసాయం చేసే మహిళ రైతులు , వృద్ధులు, వికలాంగులు క్యూ లైన్ లో నిలబడలేక, రోజులు తరబడి యూరియా సరఫరా కేంద్రాలు చుట్టూ తిరగలేక నానా అవస్థలు పడుతున్నారు అని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో అధిక విస్తీర్ణంలో వరి సాగు చేసిన నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి తో వైరా రైతులకు యూరియా సరఫరా పెంచాలని డిమాండ్ చేశారు.అనతరం మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ కి వినతి పత్రం అందజేశారు, వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ మాట్లాడుతూ మంగళవారం వైరా కేంద్రం లో యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు, మండలం లో వరి సాగు ఎక్కువగా ఉన్న పరిస్థితి దృష్ట్యా జిల్లా అధికారులకు ఇప్పటికే నివేదిక అందించామని ఆ మేరకు యూరియా సరఫరా కూడా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్,తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, నాయకులు పైడిపల్లి సాంబశివరావు, కామినేని రవి,చిత్తారు మురళి, యనమద్ది రామకృష్ణ, నారికొండ అమరేంద్ర, మాడపాటి రాజేష్, రైతులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-వచ్చే జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి, -గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు,**

**-మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలసి మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో మంత్రివర్యులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. 690 కోట్ల తో మున్నేరుకు ఇరువైపులా 17 కి.మీ. మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటివరకు 6.4 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగులు భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దని, వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 180 కోట్లతో చేపడుతున్న పనులు ఇప్పటివరకు 53 శాతం పూర్తయినట్లు తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం మార్చి లోపల పూర్తి అవ్వాల్సి ఉండగా, వర్షాల



కారణంగా వచ్చే మే నెలాఖరుకు పూర్తి అవనున్నట్లు మంత్రి అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిలా పై నిర్మిస్తున్న రోప్ వే కు భూ సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 29 కోట్లతో చేపడుతున్న రోప్ వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి, వచ్చే జూలై నాటికి అగ్రిమెంట్ ప్రకారం మొత్తం పూర్తి చేయాలన్నారు. ఖిలా పై చేపట్టాల్సిన పనుల గురించి ప్రణాళిక చేయాలన్నారు. ఖిలా కు రోడ్ కనెక్టివిటీ విస్తరణ కు చర్యలు చేపట్టాలన్నారు. నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ధాంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరు పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం గుండానే రాకపోకలు ఉంటాయన్నారు. నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలోకి రాకుండానే ఆయా గమ్యస్థానాలకు వెళతారని, నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామి నారాయణ్ స్కూల్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈ సమీ క్ష లో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా ముగియటకు కృషిచేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు

**– పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడానికి అహర్నిశలు కష్టపడి నిబద్ధతతో పనిచేసి సహకరించిన పోలీసు, హోంగార్డు సిబ్బందికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందనలు తెలియజేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో వినాయక నవరాత్రులు మొదలు నిమజ్జనం వరకు ప్రజల భద్రతకు కట్టుబడి, ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉత్సవాలు జరగడానికి సకాలంలో సహకారం అందించిన వివిధ శాఖల అధికారులను, సంభాద్రి ఉత్సవ కమిటీ, పీస్ కమిటీ సభ్యులను, వివిధ వర్గాల ప్రజలకు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.

## రోకటి సురేష్ కు నివాళులు అర్పించిన శెట్టి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



జాలురుపాడు మండలం పాపకొల్లు గ్రామం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్ పి టి సి రోకటి సురేష్ చనిపోయిన విషయం తెలుసుకుని వారి స్వగ్రామం వెళ్లి వ్హారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మరియు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు, మున్నూరు కాపు జిల్లా నాయకులు దుగ్గిదేవర వెంకట్ లాల్, యాసా రామారావు మరియు గొంగటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు..అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేసారు.

# కదం తొక్కిన వ్యవసాయ కార్మికులు

**-బి.కె.ఎం.యు ఆధ్వర్యంలో ప్రదర్శన, కలెక్టరేట్ వద్ద ధర్నా**

**హామీలు అమలు చేయక పోతే పోరాట కార్యాచరణ ఫించన్ల పెంపు, మహాలక్ష్మిపథకం అమలు సత్వరమే చేపట్టాలి**


**-సి.పి.ఐ నేత బాగం హేమంతరావు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం 8 సెప్టెంబర్ ఖమ్మంలో వ్యవసాయ కార్మికులు కదం తొక్కారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో తెచ్చిన సవరణలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం ( సి.పి.ఐ అనుబంధం) సోమవారం ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎన్.ఆర్. గార్డెన్ సమీపం నుంచి కలెక్టరేట్ వరకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగన సి.పి.ఐజాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయకార్యదర్శిజమ్ముల జితేందర్రెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు నడవగా కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్ నినాదాలతో హోరెత్తింది. అసరా ఫించన్లను పెంపుదల చేయాలని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ బరోసాను అమలుచేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మఇళ్ళు ఇవ్వాలని, మహాలక్ష్మి పథకాన్ని సత్వరమే అమలు చేయాలని వ్యవసాయ కార్మికులు నినదించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్చ్కాడిన ప్లేకార్డులను ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు తరలిరావడంతో కలెక్టరేట్వద్ద ఆందోళనా పూరిత వాతావరణం నెలకొన్నది.

**హామీలు అమలు చేయక పోతే పోరాట కార్యక్రమం**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయక పోతే ఆందోళన తప్పదని, ప్రజల పక్షాన పోరాట కారాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు భాగం హేమంతరావు హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి 20 మసాలు గడిచినా కొన్ని హామీల విషయంలలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందన్నారు. సంపదను సృష్టించి హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్నేతలు అధికారంలోకి వచ్చిన తరువాత ఆదశగా అడుగులు వేయలేదని హేమంతరావు ఆరోపించారు. ఫించన్లను పెంచుతామని స్పష్టమైన హామీఇచ్చారని 20 మసాల కాలంలో ఫించన్ల మొత్తాన్ని పెంచడం కాని, కొత్త ఫించన్లు ఇవ్వడం జరగలేదన్నారు. గత ప్రభుత్వం చెప్పినట్లుగా 57 సంవత్సరాలకే ఫించన్లు అమలు చేయడంతోపాటు వయో వృద్ధులైన వ్యవసాయ కార్మిక దంపతులకు ఫించన్లను వర్తింపచేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంలో రూ.2500లు మహిళల ఖాతాలో జమచేస్తామని తెలిపారని, ఇంతవరకు ఈ పథకాన్ని ప్రారంభించలేదన్నారు. రైతు బరోసా మాదిరి వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆసరా పేరుతో ఏడాదికి రూ.12 వేలు జమచేస్తామని ప్రకటించారని కాని ఇంతవరకు ఏ వ్యవసాయ కార్మికుని బ్యాంకు ఖాతాలోను సొమ్ము జమచేయలేదని హేమంతరావు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యు త్, ఉచిత బస్ తోనే హామీలు నెరవేర్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేసే దిశగా పయనిస్తున్నదని జాతీయ గ్రామీణ ఉపాధి.హామీ పథకం సవరణలు తీసుకొచ్చి ఉపాధిహామీ పథకానికి కార్మికులను దూరంచేసే ప్రయత్నం చేస్తున్నదని ఆయన తెలిపారు. తక్షణం సవరణ ప్రతిపాదనలు




ఉపసంహరించుకోవాలని, రెండు సార్లు ఫోటో పద్దతి రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆందోళనుద్దేశించి సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రసంగించగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, ఎస్.కె. జానిమియా, కొండవర్తి గోవిందరావు, బి.జి.క్లెమెంట్, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళాపతి, సి. హెచ్. సీతామహాలక్ష్మి, పగదాల మల్లేష్, వేపూరి రవీంద్రబాబు, దండు ఆదినారాయణ, మేకలశ్రీనివాసరావు, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగుగాంధీ, యానాలి సాంబశివరెడ్డి, కూచిపూడి రవీందర్, ఇటికాల రామకృష్ణ, శాఖమూరి శ్రీనిటవవాసరావు, కాశనబోయిన అయోధ్య, సింగారపు సత్యనారాయణ, గోగుల ఆది, బోడాచీనా, మేళ్ళచెరువు వీరబాబు, పగిళ్ళవీరభద్రం తదితరులు పాల్గొన్నారు. డిమాండ్చ్కాడిన వినతి పత్రాన్ని అధికారులకు అందచేశారు.



# ఈనాటి అద్భుతాలన్ని ఒకనాటి ఆలోచనలే – గుండాల కృష్ణ

**– యస్.బి.ఐ.టి. లో సృజనాత్మకంగా సాగిన బూటా క్యాంప్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రస్తుతం అద్భుతంగా కనిపించేవన్ని ఒక నాటి ఆలోచనలలోనుంచి ఉద్భవించినవే నని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కళాశాలలోని ఇన్నోవేషన్ సెల్ ద్వారా నిర్వహించిన అంతర్గత హ్యాకథాన్, ఐడియా బూట్ క్యాంప్ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ తీక్షగా గమనిస్తే ప్రతి విషయంలోను సృజనాత్మకత కనిపిస్తుందని, సమాజంలో జరిగే మార్పులన్ని ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే సాధ్యమైనవని గుర్తు చేసారు. జాతీయ విద్యాశాఖ, విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్, ఎఐసిటిఈ వారు సంయుక్తంగా నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాను సిద్ధపడు ఉద్దేశ్యంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా థింక్వాండ్ సి.ఈ.ఓ. అండ్ డైరెక్టర్ వరదా శ్రీనివాస్, టెక్ స్వాప్ ఏ.ఐ. చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ సాయిపవన్ సాకేత్, టాస్క్ తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదా శ్రీనివాస్ మాట్లాడుతూ తరగతి గదిలోనే రేపటి సమాజం తయారవుతుందని తెలిపారు. సాయిపవన్ సాకేత్ మాట్లాడుతూ ప్రతి ఆలోచన మొదట వింతగానే కనిపిస్తుందని, పట్టు వదలకుండ ప్రయత్నించినపుడే అద్భుతం సృష్టించగలమని తెలిపారు. నిన్నటి తరం ఆలోచనల నుంచే నేటి ఇంటర్నెట్ ఆవిర్భవించిందని బాలు ప్రవరాఖ్య వ్యాఖ్యానించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల ఇన్నోవేషన్ సెల్ విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టె క్రమంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం టాస్క్ వారి ఐ4టివై2.0 రాష్ట్రస్థాయి హ్యకథాన్ లో తమ కళాశాలకు చెందిన 10 గ్రూప్లు అర్హత సాధించాయని, జాతీయ స్థాయిలో నిర్వహించిన బిజినెస్ ప్లాన్ ఛాలెంజ్లో కూడా తమ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు గుర్తుచేసారు. కళాశాల వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య మాట్లాడుతూ, ఇన్నోవేషన్ అనేది సృజనాత్మకత







కూడిన ప్రక్రియ అని, విద్యార్థులు తమ ఆలోచనలను సామాజిక అవసరాలకనుగుణంగా వృద్ధిచేసి అంకుర సంస్థలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ సృజనాత్మకత దాగి ఉంటుందని, దానిని వెలికితీసే పనిలో తమ కళాశాల ఇన్నోవేషన్ సెల్ నిరంతరం కృషి చేస్తుందని, రానున్న రోజులలో మరిన్ని ఆవిష్కరణలు తమ కళాశాల నుంచి ఉద్భవిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన లోగోను ఆవిష్కరించారు మరియు వారు ప్రదర్శించిన ఆలోచనలు పలువురి ప్రశంసలు పొంది ఆలోచింపజేసాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డా. మురళిమోహన్, కోఆర్డినేటర్ పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత రోకటి సురేష్ అకాల మరణం

**–పార్థివ దేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్,సాంబశివరావు**

**–అంతిమ యాత్రలో పాల్గొన్న యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యేలు**







**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నేత,రోకటి సురేష్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయన మరణించిన సమాచారం తెలిసిన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు పాపకొల్లులోని సురేష్ నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే లు మాట్లాడుతూ రోకటి సురేష్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి ఎంపీటీసీ,సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికై బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. నిబద్ధతతో రాజకీయాల్లో ఉంటూ జూలూరుపాడు మండల పరిసర ప్రాంత ప్రజలకు ఆయన సేవాలందించారని పేర్కొన్నారు. సురేష్ అకాల మరణానికి తమ సంతాపాన్ని తెలుపుతూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గొప్ప స్నేహశీలిని కోల్పోవడం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. అనంతరం రోకటి సురేష్ అంతిమ యాత్రలో ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, సాంబశివరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, రామిశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్ధన్, వేల్పుల నరసింహారావు, సీపీఐ పార్టీ మండల నాయకులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్ కె నాగులుమీరా, చాంద్ పాషా, గుడిమెట్ల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి సైకిల్ వితరణ చేసిన ఉపాధ్యాయుడు

**–సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని బొల్లికొండ స్నేహకు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోత్ వెంకటేశ్వరరావు సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ స్వగ్రామమైన తొట్టి పంపు నుండి కాలినడకన పాఠశాలకు వస్తూ ఉండేది. ఆమె ఇబ్బందిని చూసి తల్లిదండ్రులు పాఠశాల మానిపించాలని భావించగా, పాఠశాల జీవశాస్త్ర బోధన ఉపాధ్యాయులు జవహర్ బాబు తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు తీసుకువచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థిని గురించి తన కుమార్తె డాక్టర్ అభినయ దృష్టికి తీసుకువెళ్లగా ఆమె వెంటనే స్పందించి సుమారు రూ 7000 ల సైకిల్ ను వితరణ చేశారు. పేద విద్యార్థికి సైకిల్ వితరణ చేసిన డాక్టర్ అభినయకు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసి పాఠశాల ఉపాధ్యాయులు, డాక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన బీసీ గురుకుల కళాశాల విద్యార్థులు

**–క్రీడాకారులను అభినందించిన అధ్యాపక బృందం...**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే డిగ్రీ, జూనియర్ ఇంటర్ బాలుర గురుకుల కళాశాల లోని విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికైయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ తెలిపారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో బాల్ బ్యాట్మెంటన్ ఎంపికైన క్రీడాకారులను, బీసీ గురుకుల ఆర్సిఓ సిహెచ్ రాంబాబు, డిసిఓ బ్యూలారాణి, ఏటీపీ శ్రీకాంత్, పిడి డాక్టర్ రఘువరన్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొని బాల్ బ్యాట్మెంటన్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎం శ్రీహరి, ఎం రఘురాం (డిగ్రీ ద్వితీయ), ధనుష్, కే వినయ్ ఐ జానకి రామ్ ( మొదటి ఇంటర్ ), ఎం చరణ్ ( ద్వితీయ ఇంటర్ ), లు రాష్ట్ర స్థాయికిఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని కోరారు.

# కె. ఎల్. ఆర్. కళాశాలలో వరల్డ్ ఫిజియోథెరపీ డే వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని స్థానిక కె.ఎల్.ఆర్. పిడియోథెరపీ కళాశాలలో చైర్ పర్సన్ కె. నాగమణి, సెక్రేటరి సిద్ధార్థ రెడ్డి, డైరెక్టర్ మురళి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ ఫిజియోథెరపీ డే ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పాల్వంచ బస్టాండ్ నుంచి ధమ్మపేట సెంటర్ వరకు, అదేవిధంగా కొత్తగూడెం గణేష్ టెంపుల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిజియోథెరపి విద్యార్థిని విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ సునీల్ రావుతో పాటు అధ్యాపకులు డాక్టర్ అర్చన, డాక్టర్ ప్రియాంక, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగ వృధాప్యంలో వచ్చే సమస్యలు, ఇతర వ్యాధులకు అవగాహన సదస్సుతో పాటు ప్రజలకు ఫిడియోథెరపి చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సూర్య
మంగళవారం 09 సెప్టెంబర్ 2025

# ట్రంప్ సుంకాలపై మోదీ నోరు విప్పాలి-వ్యతిరేకించాలి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్8)భారతదేశలో పేదలకు,నిరు పేదలకు,రైతులకు కార్మికులకు సమస్త ప్రజానీకానికి నష్టం కలిగించే విధంగా భారతదేశ ఎగుమతులపై అమెరికన్,సామ్రాజ్యవాద డోనాల్డ్ ట్రంప్ సుంకాలు 50% విధించినప్పటికీ కనీసం నోరు మెదపకుండా వ్యవహరించి మోడీ ట్రంపు నా ఫ్రెండ్ అనగానే స్పందించడం 140 కోట్ల ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించే భారత ప్రధానిగా వ్యవహరిస్తున్నట్లు లేక ట్రంప్ స్నేహితుడిగా ఉండాలనుకుంటున్నారా అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర విమర్శించారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్,, బచ్చల నంద 16వ వర్ధంతి సభ ధరావత్ వినోద్ అధ్యక్షతన సోమవారం పాటిమీద గుంపులో జరగగా కే నరేంద్ర మాట్లాడుతూ భారతదేశం పట్ల ట్రంప్ దుర్మార్గంగా వ్యవహరించిన మోడీ అలా వ్యవహరించడం అనేది అర్థం కాని ప్రశ్న ఏమి కాదని ఈ దేశ కార్పొరేట్ల లాభాల కోసమే అమెరికాతో మోడీ స్నేహం చేస్తున్నారని ఇలా వ్యవహరించడం భారతదేశాన్ని అమెరికన్ సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టడమేనని, డోనాల్డ్ ట్రంప్ మంత్రివర్గ సహచరులు సలహాదారులు ఎన్ని రోజులకైనా భారతదేశం క్షమాపణ చెప్పి ఒప్పందం కుదుర్చుకుంటుందని చెప్పిన అమెరికాతో మోడీ స్నేహం ఏమిటని భారత దేశ ప్రజలు ఏవగించుకుంటున్నారని కె నరేంద్ర పేర్కొన్నారు. అమెరికాతో స్నేహం చేసిన దేశాల పరిస్థితి ఏమిటో మోదీ చరిత్రని ఒకసారి చదువుకోవాలని హితవు పలికారు. బీహార్ లో ఎన్నికల్లో గెలుపు కోసం జీఎస్టీ స్లాబుల తగ్గింపుతో నాటకం ఆడుతున్నారని, ఓట్ల చోరీ అంశాన్ని పక్కకు తప్పించడానికి సరుకుల ధరలు తగ్గింపు ఎత్తుగడ ప్రజలను మోసగించడానికి గత ఎనిమిది సంవత్సరాలుగా మోడీ ఈ ఆలోచన ఎందుకు చేయలేదని ప్రజల గోల్లోడగొట్టి వసూలు చేసిన పన్నులు సంగతి ఏమిటని మోదీని



చిత్తుచిత్తుగా ఓడించినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని కే నరేంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం 6 గ్యారంటీల్ని హడావుడిగా ప్రారంభించి సంపూర్ణంగా అమలు జరపకుండా లబ్ధిదారులను తగ్గిస్తూ మోసం చేస్తున్నదని, యూరియా,42% రిజర్వేషన్ల అడ్డం పెట్టుకొని కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని ఈ కారణంగా స్థానిక పాలన భ్రష్టు బట్టి పోయిందని అందుకే అంతర్గత రహదారులు పారిశుద్ధ్యం వీధిలైట్లు వంటి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను చైతన్యపరిచి సమరశీల పోరాటాలు నిర్వహించడమే బచ్చల నందకు ఇచ్చే నిజమైన నివాళి అని కే నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో పార్టీ మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ, యనమనగండ్ల రవిబాబు, వల్లే బోయిన కొండలరావు, అజ్మీర శోభన్ బాబు,శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య,ఎరిపోతు భద్రయ్య,బచ్చల బుజ్జమ్మ, బచ్చల సీతమ్మ, ధరావత్ సరిత,పాయం అనసూర్య, బజ్జల వెంకన్న, బానోతులాలు, ధరావత్ రవికుమార్,ఈసం వీరస్వామి ,మెరుగు రాములు, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ కనపతి రాంబాయి జెండా ఎగురవేశారు.

# తెల్లం, సోయం లను సస్పెండ్ చేయాలి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్......**

తెల్లం వెంకట్రావు, సోయం బాబురావును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని రాజ్ గోండులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి ఎల్ హెచ్ పి ఎస్. రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ కోరారు. పెనుబల్లి మండలం బ్రహ్మలకుంట గ్రామంలో పెనుబల్లి మండల అధ్యక్షుడు పండు నాయక్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును, బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలా చేరిన సోయం బాబురావును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినారు. త కాంగ్రెస్1976 లో ఇందిరా గాంధీ పార్లమెంటు బిల్లు పాస్ చేశారనేది తెలియకుండా లంబడోళ్ళను ఎస్ టి లో నుండి తీసేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం చాలా దుర్మార్గం అన్నారు. అసలు అనిల్ కే చందా కమిటీ రాజ్ గొండులకి ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆనాడే తీర్మానించ్చారని తెలిపారు. అన్నదమ్ముల కలిసి ఉన్న ఆదివాసులు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటే గిరిజనులకు ఎనలేని అభిమానం ప్రేమ ఉందని ఇందిరాగాంధీ అంటే బంజారా బంజారా అంటే ఇందిరాగాంధీ అని అన్నారు. తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి సస్పెండ్ చేసి గిరిజనులకు అస్తిత్వాన్ని వారి హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షుడు పండు నాయక్. కల్లూరు మండల అధ్యక్షుడు. బానోత్ నందు నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, రాంబాబు నాయక్ కృష్ణా నాయక్, పులియా నాయక్, హుస్సేన్ నాయక్, రాము నాయక్, రవి నాయక్, పాల్గొన్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్‌లో ఘనంగా గ్రీన్ కలర్స్ డే

**– పిల్లలలో చిన్నప్పటి నుంచి ప్రకృతి పట్ల ప్రేమ కలిగితేనే సుసంపన్నమైన జీవన విధానానికి అలవాటు పడతారు**




**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రీన్ కలర్స్ డే అనేది పాఠశాలలు మరియు కిండర్ గార్టెన్‌లలో పిల్లలకు ఆకుపచ్చ రంగు ప్రాముఖ్యతను తెలియజేయడానికి, ప్రకృతిని ప్రేమించడం నేర్పించడానికి నిర్వహించే ఒక కార్యక్రమం. ఈ రోజున పిల్లలు ఆకుపచ్చ దుస్తులు ధరించి, ఆకుపచ్చ రంగు వస్తువులను తీసుకువచ్చి ఆడుకుంటూ, పర్యావరణం గురించి తెలుసుకుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాలలో సెక్రటరీ మరియు కరస్పాండెంట్ బి.అంజన్ బాబు అధ్యక్షతన గ్రీన్ కలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి పచ్చదనం ప్రాధాన్యాన్ని ప్రతిబింబించారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల ఉత్సాహంతో కళకళలాడింది. ఈ సందర్భంగా అంజన్న బాబు మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు ప్రకృతికి మరియు పర్యావరణానికి ప్రతీక కాబట్టి గ్రీన్ కలర్స్ డేను జరుపుకున్నట్లు తెలిపారు.

పిల్లలకు రంగుల గురించి, ముఖ్యంగా ఆకుపచ్చ రంగు యొక్క ప్రాముఖ్యతను విద్యాపరంగా బోధించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్. చందు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం లో వీరన్న సేవలో భేష్

**–అన్ని తానై చూసుకున్న శానిటేషన్ అధికారి**





**సూర్య మేజర్ (వైరాటౌన్) :-**

వైరా లో సోమవారం నల్లచెరువు వద్ద జరిగిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో అన్ని తానై చూసుకున్న వైరా మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి వీరన్న కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ప్రతి సంవత్సరం వైరా నల్ల చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను మున్సిపల్ శాఖ చేస్తూ ఉంది .ఈ సంవత్సరం కూడా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లలో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపించాడు. శానిటేషన్ అధికారి విరన్న అధికారులు చెప్పిన ప్రతి మాటను ఆదేశాలను తన విధి నిర్వహణలో చూపించాడని చెప్పవచ్చును. మున్సిపల్ కమిషనర్ కు ఫీవర్ రావడంతో ఎక్కువ సమయం ఉండలేకపోయాడు, ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వీరన్న అందరితో మమేకమై చిన్న పెద్ద అనే తేడా లేకుండా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో ఇతర సిబ్బందితో సూచనలు సలహాలు ఇచ్చుకుంటూ పోలీస్ రెవిన్యూ మత్స్యశాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు సలహాలు తీసుకుంటూ వైద్య శిబిరం ఏర్పాటు చేయించి తనదైన శైలిలో ప్రశాంత వాతావరణంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయడంలో విరన్న నూ పలువురు అధికారులు కూడా అభినందించారు. కానీ కనిపించవలసిన కొంతమంది ముఖ్యమైన మున్సిపల్ అధికారులు ఆ ప్రాంతంలో కనిపించలేదు, అధికారులకే బాధ్యత ఎక్కువ అలాంటి అధికారులు బాధ్యతారహితంగా ఉంటే ఎలా ఒక్కసారి ఆలోచించుకోండి. ఏది ఏమైనా వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన వీరన్న విది నిర్వహణ భేష్ అని చెప్పవచ్చు

# మద్యం తాగి డ్రైవ్ చేయకండి ప్రమాదాలకు గురికాకండి

**– డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై రామారావు.**





**సూర్య మేజర్ వైరా టౌన్:-**

మద్యం తాగి వాహనాలు నడపకండి ప్రమాదాలకు గురికాకండి అని వైరా మండల ఎస్సై పుష్పాల రామారావు అన్నారు.సోమవారం వైరా పోలీస్ స్టేషన్ నందు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి ఎస్ఐ రామారావు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆ ప్రమాదాల వల్ల ఎంత నష్టం జరుగుతోందో ఒకసారి ఆలోచించండి ,ఏదైనా జరిగితే మీ కుటుంబం ఎలాంటి నష్టపోతాదో అదే విధంగా ప్రమాదంలో ఎదుటి వారికి కూడా ఏదైనా జరిగితే వారి కుటుంబం ఎంత నష్టపోతుందో ఆలోచించాలి ,మద్యం తాగి డ్రైవ్ చేయొద్దు అని ఆయన వారికి సూచించారు, ఇటీవల కాలంలో మద్యం మత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని జరిమానా చెల్లించే విధంగా లోకదాలతో పరిష్కరించుకునేందుకు మధిర పంపించడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు తోలేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జాగ్రత్తలు లేకపోతే జరిగే ప్రమాదాల వల్ల మనం ఎంతో నష్టపోతామని ఎస్సై రామారావు తెలిపారు.

# ఒకప్పుడు గొప్పగా బతికిన కుటుంబం..నేడు అడుకుతినే బ్రతుకులు..

**-కనీసం ఇల్లు లేని కుటుంబం..**

**-ఆ కుటుంబాన్ని చూసిన ఒక రాజకీయ నాయకుడు గ్రామస్తులు చెల్లించిపోయి తనకు చేతనైన సహాయం చేస్తాను అని హామీ ఇచ్చారు.. మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే గౌస్ దేవి**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 8)సింగరేణి గ్రామంలో ఒకప్పుడు ఎంతో గొప్పగా బతికినా కుటుంబం.నేడు వీరి బ్రతుకులు అడుకు తినే పరిస్థితికి వచింది.ఇల్లు లేక చినిగిపోయిన డేరాల కట్టుకొని బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి.ఆ షాపుల వద్ద ఈ షాపుల వద్ద..చిన్న చిన్న సరుకులు మోస్తూ.. వచ్చిన నాలుగు పైసలతో కుటుంబాన్ని పోషించుకోవాల్సిన దుస్థితి.వీళ్ళ దీనావస్థ చూసి ..అయ్యో ఒకప్పుడు మంచిగా బతికిన కుటుంబం, ఇప్పుడు ఈ పరిస్థితుల్లో ఉన్నది.పగవారికి కూడా ఈ పరిస్థితి రాకూడదు' అని కనికరించే.. మంచి మనసున్న వారు "ఇదిగో సింగ్ ఇది తీసుకో" అని పదోపరకో ఇస్తే.. కుటుంబాన్ని వెల్లదీయాల్సిన హృదయ విధారకర పరిస్థితి. కారేపల్లి రైల్వే స్టేషన్ బజార్లో నివాసముండే జమిందార్ల కుటుంబం సింగ్ ఠాకూర్ కుటుంబం అంటే అందరికీ తెలుసు. కారేపల్లి రైల్వే స్టేషన్ నుంచి,బస్టాండ్ సెంటర్, లాడిస్ బజార్,కొత్త సొసైటీ ఆఫీస్ వరకు.. ఉన్న స్థలాలన్నీ వీరి ఖాన్దాన్ లో ఒకప్పుడు ఉండేవి.ఆ రోజుల్లో.. వీరి ఇంట్లోనే చేత బావి ఉండేది.కారేపల్లి (సింగరేణి) రైల్వే స్టేషన్కు సమీపంలో ఉన్న ప్రజలు ఈ చేత బావిలోనే నీళ్లు తెచ్చుకునేవారు.ఒకప్ప డు బాగా బతికిన కుటుంబం..ఇప్పుడు ధీనమైన స్థితిలో ఉన్నది. డేరాలు కట్టుకొని ఉండే ఇంట్లో..వృద్ధురాలైన హంసవలి ఠాగూర్ , ఆమె నలుగురు కుమారులు రాజేందర్ సింగ్ ఠాగూర్, ధర్మేందర్ సింగ్ ఠాగూర్, రామేందర్ సింగ్ ఠాగూర్, రఘునందన్ సింగ్ ఠాగూర్ తో పాటు,ఇద్దరు కుమార్తెలు..గులాబీ రాణి ఠాగూర్,గంగారాణి ఠాగూర్ లు నివసిస్తున్నారు. వృద్ధురాలకు వచ్చే పెన్షన్ తో ఆమె మందులకే సరిపోతుండగా..ఇంట్లో ధర్మేందర్ సింగ్ ఠాగూర్ తప్ప, మిగతా వారంతా మానసిక వ్యాధులతో బాధపడుతున్నారు. ఇగ..వర్షం వస్తే వీళ్ళ పరిస్థితి వర్ణాతీతం. పైనుంచి కారుతున్న నీళ్లను తపాలలో పట్టుకోవాల్సిన పరిస్థితి. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ.. జీవనం గడుపుతున్న ఠాగూర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి మనమంతా ముందడుగు వేయాలన్న భావనంతో..వారి యొక్క కుటుంబ పరిస్థితిని వివరించాల్సి వచ్చింది. ఇటీవల.. సింగ్ కుటుంబానికిఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయింది. కాగా..స్థానిక వీరయ్య మేస్త్రితో మన గ్రామ పెద్దలు కొంతమంది కలగజేసుకొని ఇంటి నిర్మాణ విషయమై మాట్లాడారు.అయితే.. ప్రభుత్వం ఇచ్చే రూ 5 లక్షలతో పాటు, అదనంగా



రెండు లక్షలు ఇస్తే.మెటీరియల్ తో సహా ఇల్లు నిర్మించి ఇస్తానని.వీరయ్య మేస్త్రి హామీ ఇవ్వడం జరిగింది.చేతిలో చిల్లి గవ్వలేని పరిస్థితి.ఏమి చేయాలో తోచని పరిస్థితిలో సింగ్ కుటుంబం.తమకు తెలిసినా దుకాణదారులను,గ్రామ పెద్దలను ఈ విషయమై కలిశారు.మాకు తోచిన సహాయం ఎంతో కొంత చేస్తామని ముందుకు వస్తున్నారు.మనస్సు మంచి మనిషి మనస్సు వ్యక్తి, మనస్సు చలించి సహృదయంతో సింగ్ కుటుంబానికి ఆసటగా నిలుస్తారని, తమకు తోచిన ఆర్థిక సాయం చేస్తారని భావిస్తున్నాం.దీనిలో భాగంగానే.సింగరేణి గ్రామస్తులు ఎస్కే గౌసుద్దీన్ తన వంతుగా..పది కట్టల సిమెంటు బస్తాలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. సింగరేణి గ్రామ పెద్దలు తురక నారాయణ, గంగరబోయిన శ్రీనివాసరావు,ఖలీలుల్లా ఖాన్ పాల్గొన్నారు.

# ఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లి బాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మ దిన%శీ% ను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులుతో భారీ ఎత్తున ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ఎమ్మెల్యేకు, సతీమణి లక్ష్మి గారికి శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, ఎమ్మెల్యే గారు అందుబాటులో లేనప్పుడు సోదర భావంతో లక్ష్మీ గారు మాకు అన్నదండలుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, సేలం పుల్లయ్య బాధావత్ నాగరాజు గుగులోతు రవి మేకలఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లి బాబు యాదవ్



**ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న మల్లి బాబు యాదవ్**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మ దినంను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులుతో భారీ ఎత్తున ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ఎమ్మెల్యేకు, సతీమణి లక్ష్మి గారికి శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, ఎమ్మెల్యే గారు అందుబాటులో లేనప్పుడు సోదర భావంతో లక్ష్మీ గారు మాకు అన్నదండలుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, బడుగు సాంబమూర్తి, మండల రాము, భార్గవ్, డానియేలు, %ంఎ%. జానీ, పి ఎ. రాజేష్ మేకల శ్యామ్, తాటి బిక్షం, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, సేలం పుల్లయ్య బాధావత్ నాగరాజు గుగులోతు రవి మేకల మల్లికార్జునరావు,బొడ్డు లక్ష్మి నారాయణ, బట్టు రాము, సాయి, మేకల మల్లికార్జునరావు,బొడ్డు లక్ష్మి నారాయణ, బట్టు రాము, సాయి మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు 15 లాప్ టాప్ లు వితరణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండలం వివిఎం బంజర్ హై స్కూల్ లో సోమవారం హెూప్ గ్లోబల్, సోషల్ ఇంటిగ్రెటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, వి జి ఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వెంసురు, ఖమ్మం మండలాలలో హై స్కూల్ విద్యార్థులకు సానిటరీ పాడ్స్, సైన్స్ ల్యాబ్ మెటీరియల్స్, ఇంజనీరింగ్ రూరల్ మెరిట్ విద్యార్థులకు లాప్టాప్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో అన్నపూర్ణ,ప్రిన్సిపాల్ యూసాఫ్, బెల్లం కొండ శ్రీనివాసరావు, బాజినీ నర్సింహా, తోటకూర నాగేశ్వరావు, భద్రకాళీ,రజని, నాగులరాంబాబు, వివి రామారావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా పంపిణి ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి..!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**



జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఖమ్మం కొంగర వెంకటేశ్వరరావు వారు కామేపల్లి సొసైటీ ,కొండాయిగూడెం సొసైటీలను సందర్శించి యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలన చేసినారు. తాత్కాలికంగా పొన్నెకల్లు రైతు వేదికలో ఏర్పాటు చేసిన యూరియా సేల్ కౌంటర్ ను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేసినారు. యూరియాని దఫ దఫాలుగా వాడుకోవాలని నానో యూరియా మరియు నానో డి.ఏ.పి లను పిచికారి చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు .యూరియా కొరత లేదని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి .తారా దేవి ,వ్యవసాయ విస్తరణ అధికారులు జి. ఉష, బి. శ్రీ కన్య, జి .దీపక్ రెడ్డి, బి .జగదీశ్వర్ బి .భాస్కర్ , ఏ .రవి కుమార్ కామేపల్లి సొసైటీ సెక్రెటరీ గాదే నాగయ్య, కొండాయిగూడెం సెక్రటరీ దొడ్డ ముత్తయ్య , సొసైటీ సిబ్బంది రైతులైన మాలపోలు గోపి, వల్లభనేని వెంకటప్పయ్య, హత్కర్ సక్రమ్, బోడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలంపల్లి గ్రామంలో ఎంపీటీసీ పోలింగ్ బూతును ఏర్పాటు చేయాలి.. దారావత్ బద్రు నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్8)మండల కేంద్ర పరిధిలోని భాగ్యనగర్ ఎంపీటీసీ పోలింగ్ బూత్ పోలంపల్లిలో ఏర్పాటు చేయాలి.మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ పోలంపల్లి సింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండా ప్రాదేశిక నియోజకవర్గం భాగ్యనగర్ తండా పంచాయితీ మరియు పోలంపల్లి,గ్రామపంచాయతీ కలిపి ఒక ప్రాదేశిక నియోజకవర్గంగా ఏర్పడి ఉన్నది కానీ పోలంపల్లి,గ్రామపంచాయతీ వారు సుమారు నాలుగు కిలోమీటర్ల నుంచి 5 కిలోమీటర్ల వరకు నడుచుకుంటూ వచ్చి భాగ్యనగర్ తండాలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పిటిసి సంబంధించిన ఓట్లను వేయుచున్నాము మా పంచాయతీ వేరువైన గతంలో భాగ్యనగర్ రెండుగా ఒక ప్రాదేశిత నియోజకవర్గం యుండెను కానీ ప్రస్తుతము మొత్తం కలిపి ఒకటే భాగ్యనగర్ తండా ప్రాదేశిక నియోజకవర్గం గా ఉంది.కావున మా గ్రామ పంచాయతీ పరిధిలోని సుమారు 1500 మంది ఓటర్లు ఐదు కిలోమీటర్ల దూరం వచ్చి ఓట్లు వేయడానికి ఇబ్బందిగా ఉంది కావున పోల్లంపల్లి పంచాయితీ పరిధిలోని యుపిఎస్ గేట్ తండాలో ఎంపీటీసీ, జడ్పిటిసి సంబంధించిన ఓటింగ్ బూతులు ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అధికారులు ఈ విషయమై స్పందించి పోలంపల్లి గేట్ తండాలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# యూరియా కోసం...కిక్కిరిసిన రైతులు

-క్యూలో పెట్టిన పట్టాదారు పాసు పుస్తకాలు

-సొమ్మసిల్లి పడిపోయిన మహిళ రైతు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యూరియా కోసం రైతులు బారులు తీరారు. వచ్చిన కొద్దిపాటి యూరియా కోసం వందలాది మంది రైతులు బారులు తీరారు. ఆరుపులు, కేకల మధ్య....తొపులాటలో ఓ మహిళ రైతు సొమ్మసిల్లి పడిపోయింది. నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం స్థానిక సోసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు.కాగా విషయం తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఉదయం నుంచే రైతులు రైతు వేదిక వద్ద జాతర ను తలపించే విధంగా తండోపతండాలు గా వచ్చారు.రైతులను వరస క్రమంలో రావాలని సూచించటంతో ఎక్కువ సేపు ఉండటం ఇబ్బందిగా ఉంటుందని భావించిన రైతులు వారి వెంట తీసుకొచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు జిరాక్సను క్యూలో పెట్టారు.



మండల వ్యవసాయ అధికారి ఎం రాధా వర్ష క్రైమ్ లో రైతులకు కోపంలో జారీ చేస్తుండగా ఒక్కసారిగా రైతులు తోపులాట జరిగింది.అంతే అరుపులు కేకలు నడుమ గందరగోళంగా మారింది. దీంతో తోపులాట అరుపుల కేకల వలన నేలకొండపల్లికి చెందిన కే మల్లమ్మ అనే మహిళ రైతుకు ఊపిరాడక ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయింది.సహచర రైతులు వెంటనే స్పందించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రధమ చికిత్స చేయించారు.ఒకే చోట ఇవ్వటం సాధ్యం కాకపోవడంతో గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. రైతులకు కోపంలో వ్యవసాయ అధికారులు,సొసైటీ అధికారులు,పోలీస్ శాఖ అధికారులు కూపన్ లు జారీ చేశారు.కాగా ప్రస్తుతం వచ్చిన యూరియాకే కాకుండా రానున్న యూరియాకు కూడా ముందుగానే కూపన్ లు జారీ చేశారు.

# 18 ఎంపీటీసీలు....95 పోలింగ్ కేంద్రాలు...

-సదాశివాపురంలో నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు

-అఖిల పక్ష సమావేశంలో ఏకగ్రీవంగా అమోదం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల ప్రాధేశిక నియోజకవర్గాలు... పోలీంగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల తుది ముసాయిదా జాబితా పై సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన అఖిల పక్షం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ యం.యర్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలు అంశాల పై సమీక్షించారు. మండలం లోని 18 ఎంపీటీసీల పరిధిలో 49,533 ఓట్లు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. గతంలో 18 ఎంపీటీసీ పరిధిలో 94 పోలింగ్ కేంద్రాల ఉండగా... ఈ ఎన్నికలలో సదాశివాపురంలో నూతనంగా పోలింగ్ కేంద్రం ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.మండలం లో మొత్తం 95 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. అంతే కాకుండా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కు సంబంధించిన ఎన్నికల నేమ వాడిని అఖిలపక్షం నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీడీవో కోరారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,తాసిల్దార్ వి వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నం బ్రహ్మయ్య,కె.వి.రెడ్డి,పాగర్తి సుధాకర్,అంజని, బచ్చలకూరి నాగరాజు,మాదాసు శ్రీనివాసరావు, ఆరెకట్ల కొండలరావు,వంగవీటి నాగేశ్వరరావు, కడియాల నరేష్,షేక్ హుస్సేన్, మల్లయ్య,సుభాన్, సీతారాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లయన్స్ క్లబ్ వారి బెస్ట్ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

-అరికొట్ల ప్రసాద్ కు ఘన సన్మానం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



సెప్టెంబర్ 8 ఖమ్మం జిల్లా. ఇంగ్లీష్ ప్రసాద్ మనందరికీ సూపరిచితమైన అరికొట్ల ప్రసాద్ చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన అరికొట్ల చటారి (చిన్న రత్నం), రత్తమ్మలకు జన్మించిన చిన్న కుమారుడు వ్యవసాయ ఆధారిత కుటుంబం నుండి వచ్చిన ఆంగ్లంపై పట్టు సాధించి కాకతీయ విశ్వ విద్యాలయం నుండి ఎంఏ ఇంగ్లీష్ పూర్తి చేశారు. టి సోల్ సర్టిఫికెట్ ఆంగ్ల బోధకుడిగా నిలిచారు ఇగ్నో నుండి బీఈడీ పూర్తి చేశారు విశ్వభాష ఆంగ్లం అనే కాకుండా ఫ్రెంచ్ లాంగ్వేజ్ ను అనూహ్యంగా సాధన చేస్తూ నిత్య విద్యార్థిగా ఆధునిక గురువుగా నిలిచారు 21 సంవత్సరాలుగా విద్యార్థుల కు మార్గ నిర్దేశం చేస్తున్న ఇంగ్లీష్ ప్రసాద్ 2003 సంవత్సరంలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హై స్కూల్ లో ఉపాధ్యాయ జీవితాన్ని ప్రారంభించారు అనతి కాలములోని ఓ ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తూ కొద్ది కాలంలోనే ప్రధాన ఆంగ్ల ఉపాధ్యాయుడిగా మారి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ బోధించే ఉపాధ్యాయులకే ఉపాధ్యాయుడిగా నిలిచారు 2007 నుండి 2016 సంవత్సరం వరకు ప్రసాద్ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ ను స్థాపించి కొన్ని వేల మంది విద్యార్థులకు ఇంగ్లీష్ భాషను సునాయాసంగా అందించారు ఆ సమయంలో ఇంగ్లీష్ ప్రసాద్ గా కీర్తిని పొందారు 2019లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకులలో టీజీటీ ఇంగ్లీష్ టీచర్ ఉద్యోగం పొంది 2024 సంవత్సరంలో జోన్ – 4లో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందారు 2025 లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నందుకు గాను ఖమ్మం లైన్స్ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ జీవితం విద్యార్థులకు అంకితం చేస్తూ పీహెచ్డీ అర్హత పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నిత్య విద్యార్థిగా మనముందు వినమ్రతగా ఉన్న అరికోట్ల ప్రసాద్, ఇంగ్లీష్ ప్రసాద్ మరెన్నో విజయాలు అందుకోవాలని ఆశిస్తూ కృతజ్ఞతలు.

## చిన్న, పెద్ద లకు ఫిజియోథెరఫీ అవసరం

-ఘనంగా ఫిజియోథెరఫీ దినోత్సవ వేడుకలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలంలోని భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరికి శారీరిక శ్రమ లేకపోవడం వల్ల ఎన్నో రకాల వైకల్యాలకు గురవుతున్నారు. కావున ఫిజియోథెరపీ ఎంతో అవసరమని చిన్న పిల్లలు వయస్సు గల నుంచి పెద్ద వయస్సు గల వారికి అందరికీ ఉపయోగ పడుతుందని సత్ఫలితాలను రాబట్టు వచ్చునని ఫిజియోథెరపిస్ట్ మాగంటి ప్రభాకర్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల పరిషత్ అధికారిని డి. అన్నపూర్ణ, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వికలాంగుల పిల్లలకు స్వీట్లు, కేకు పంపిణీ చేశారు. ఐఈఆర్పిలు కొండపల్లిమంజుల, తోట ప్రజ్ఞ పిల్లలు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## మహిళను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

-స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. హరిత

**కల్లూరు, సెప్టెంబర్08(సూర్య న్యూస్):**

తల్లాడ మండలం అన్నారుగూడెం కి చెందిన మోదుగు శ్రీనివాస్ అనే వ్యక్తి భర్త చనిపోయి ఒంటరిగా నివసిస్తున్న ఒక మహిళ ను ప్రేమిస్తున్నానంటూ పెళ్లి చేసుకుంటానంటూ మాయ మాటలు చెప్పి శారీరకంగా, ఆర్థికంగా వాడుకొని తనతో నాకు సంబంధం లేదంటున్న శ్రీనివాస్ పై సంబంధిత మహిళ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. హరిత ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ పోరాట వీరుడుకి ఘన నివాళి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

విద్యుత్ పోరాట అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి వియం బంజర్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యుత్ పోరాటంలో ప్రాణాలు అర్పించిన రామకృష్ణ ను ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలు మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు. హమాలి వర్కర్స్ నాయకులు మిద్దె స్వామి, తడికమల చిరంజీవి ,బుర్రి సీతారాములు, బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణంలో మట్టి.!

దాతృవం చాటుకున్న గాడేపల్లి రవి.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

ముచ్చర్ల –జాస్తి పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణం బురదమయంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు గాడేపల్లి రవి,

స్థానిక గ్రామాల ట్రాక్టర్ యాజమాన్యులు స్పందించి 50 ట్రిప్పుల మట్టిని గుంతల మాయంగా ఉన్న ప్రాంతంలో సోమవారం పోశారు. మిగిలిన ప్రాంతంలో కూడా నీరు నిల్వ లేకుండా మట్టి పోయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరారు.

# లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలి...

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

## -శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి

## -ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి శంకుస్థాపన చేశారు.రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల చేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వి. వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పదిహేను ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు.రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కార్పోరేట్ సంస్థలకు ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం నగరంలో ఒకే రోజు ఆర్.పి.వి. 3 నూతన కమిటీల నియామకం.

## -యువతలో పెరిగిన జోష్, ఆర్పీవి సంస్థ ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ కి పెరుగుతున్న ఆదరణ.

## -వేణుగోపాల్ నగర్ 56 వ డివిజన్..నూతన కమిటీ నియామకం.



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం నగరంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ నూతన కమిటిల నియామకాల జోరు హోరెత్తుతోంది..ఓవైపు చిరుజల్లులు వర్షం, మరోవైపు ఇతర కార్యాల బిజి షెడ్యూల్ వున్నప్పటికీ నూతన కమిటీల నియామకాల జోరు తగ్గడం లేదు. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో కమిటీలు హోరెత్తుతున్నాయి..ముఖ్యంగా ముస్లిం మైనారిటీ యువత, ముస్లిం ప్రజానికం ఆర్ పి వి సంస్థలో తమ భాగస్వామ్య%శీ%తో సంస్థ శాంతియుత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడ%శీ%లో మేమసైతం అంటూ కదం త్రొక్కుతూ.. హమ్ సబ్ ఏక్ హై అంటూ.. ముందుకుసాగుతున్నారు.. వేణుగోపాల్ నగర్ అధ్యక్షులుగా ఎండి అఫ్జల్ పాషా, కార్యదర్శిగా ఖాదర్, గౌరవ సలహాదారులుగా సయ్యద్ సుజా (సదర్), ఎస్ కె. ఖాదర్ భాయ్, ఏస్ కే మౌలాలి, ఉపాధ్యక్షులుగా జాకీర్, సహాయ కార్యదర్శిగా ఎస్ కే నాగుల్ పాషా, కోశాధికారిగా నియమితులయ్యారు..కార్యవర్గ సభ్యులుగా మౌలాలి, మీరా సాహెబ్, ఎస్కే ఖదీర్, ఎస్.కె .అబ్దుల్ సాజిద్ అబ్దుల్ సాజిద్ భాయ్, ఎస్.కె . సద్దామ్, మాలిక్, అమీర్ పాషా, ఖలీద్ భాయ్, ఎస్.కె . ఆజాం బాబాలు నియమితులయ్యారు.

# ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి

## -విజయవంతంగా రక్తదాన శిబిరం.





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్**
సెప్టెంబర్ 8 ఖమ్మం నగరం ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి రామకృష్ణ 25 వర్ధంతి సందర్భంగా చేపట్టిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, 50 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు రక్తదానం చేశారని మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.బారవి, కొల్లి అనుదీప్ పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈరోజు సేకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారిలో సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, టూ టౌన్ కార్యదర్శి, బోడపట్ల సు దర్శన్, రఘునాథపాలెం మండలం సిపీఎం పార్టీ కార్యదర్శి నవీన్ రెడ్డి, పిన్నింటి రమ్య, ఎస్ కే మీరా, కత్తుల అమరావతి, కుర్రి వెంకటస్వామి, యలమద్ది నారాయణరావు, పెద్ది నాగయ్య, సత్తెనపల్లి శ్రీను, గొర్రెముచ్చు నాగేశ్వరరావు లతో పాటు హవేలీ పరిధిలో ఉన్న యూత్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వారందరికీ ఖానాపురం హవేలీ కమిటీ తరపున అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ రక్తదాన సేకరణకు సహకరించిన రుధిర బ్లడ్ బ్యాంక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొని మాకు రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞలు. ఖానాపురం హవేలీ సిపిఎం పార్టీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు ధన్యవాదాలు తెలిపారు.

# సంస్థాగత ఎన్నికలపై సమీక్ష



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
సంస్థాగత ఎన్నికలపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం గాంధీభవన్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇంచార్జి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసి అధ్యక్షులు,టిపిసిసి ఉమ్మడి ఇంచార్జీలు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్ లు, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిదులు, జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నుండి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థాగత ఎన్నికలపై జిల్లా వ్యవహారాలను డిసిసి అధ్యక్షులు ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులకు వివరించారు.

సూర్య
www.suryaa.com

# రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ....

**-జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**-ఆసక్తి గల వారు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో సన్న, చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం, ఇతర పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద స్ప్రేయర్స్ (పవర్, హ్యాండ్, బ్యాటరీ పవర్), రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి రైతులకు సబ్సిడీపై అందజేయుటకు నిర్ణయించామని అన్నారు. ఖమ్మం జిల్లాకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ యాంత్రీకరణ క్రింద 4 కోట్ల 37 లక్షల 97 వేల రూపాయలను కేటాయించడం జరిగిందని, లక్షలోపు విలువ గల పరికరాలపై సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు పరిధిలో, లక్ష రూపాయల పైబడి విలువ గల పనిముట్ల పై కలెక్టర్ ఆధ్వర్యంలో అనుమతులు ఇవ్వబడతాయని అన్నారు.ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద లబ్ది కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఘనంగా నిర్వహించుకోనున్న సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తున్నాయని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని నామ అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని నామ తెలిపారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని కోరారు.

# ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని ఆర్సిఓ సి హెచ్ రాంబాబు కోరారు. స్థానిక ఎం జె పి గురుకుల పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యాబోధనతోపాటు మౌలిక వసతులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రణాళికలు రూపొందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నీలాద్రీశ్వర ఆలయం సంప్రోక్షణ

**- స్వామివారిని దర్శించిన ఫారెస్ట్ ఉన్నతాధికారులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
చంద్రగ్రహణ అనంతరం నీలాద్రిశ్వరస్వామి ఆలయ సంప్రోక్షణ నిర్వహించారు.పెనుబల్లి మండలం శ్రీ నీలాద్రిశ్వర స్వామి దేవస్థానం నీలాద్రి విశ్వావసు నామ సంవత్సరం దక్షనాయనం శ్రావణ శుద్ధ పాడ్యమి తిథి సోమవారం వారం సందర్భంగా గ్రహణం అనంతరం ఆలయం సంప్రోక్షణ జరిగింది. భక్తులు కోనేటిలో స్నానం చేసి శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని అమ్మవారి దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.
ఫారెస్ట్ సి సి ఎఫ్ బీమా నాయక్, ఖమ్మం జిల్లా డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ నీలాద్రీశ్వరుడుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని, కొండపై ఉన్నటువంటి బై నీరు బండ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్. రజనీకుమారి, నీలాద్రిశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చీకటి నరసింహారావు, కమిటీ సభ్యులు మిట్టపల్లి నరేంద్ర, రామిశెట్టి శ్రీనివాసరావు, మానికల



ప్రసాదరావు, మామిళ్ళ సత్యనారాయణ, శ్రీరంగ నిలయం రవి, ఆలయ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలి..

**-వరదలకు నష్టపోయిన రైతాంగని ఆదుకోవాలి.**

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం,చెల్లించాలి**

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 8)సింగరేణి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రైతుల గురించి తేజ నాయక్ మాట్లాడుతూ.. నష్టపోయిన రైతులని ప్రభుత్వం ఆదుకునేటట్లు మీరు కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి సమాచారాన్ని అందించాలని మా పార్టీ తరపున మీకు తెలియజేస్తున్నాము. అఖిల భారత ఐక్య రైతు సంఘం.ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు..భాగంగా సోమవారం సింగరేణి మండలంలో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఆ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయటంలో విఫలమైంద అని ఆయన అన్నారు రాష్ట్రం వాటాగా రావాల్సి ఉన్న 9.80 లక్షల మెట్రిక్ టన్నులలో కేవలం, 5.50 లక్షల టన్నులకు మాత్రమే సరఫరా చేసింది అందువల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నుల పైగా యూరియా కొరత ఏర్పడింది అని ఆయన అన్నారు రాష్ట్రంలో వరి పత్తి మొక్కజొన్న పంటలను రైతులు అధిక విస్తీర్ణంలో వేసుకున్నారు వాటికి యూరియా అవసరం సకాలంలో యూరియాను పొలాలకు వేసుకోలేని పక్షాన పంటలు ఏపుగా పెరగవని దిగుబడి పోతుందని పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావని రైతులు ఆందోళన గురవుతున్నారని కేంద్ర ప్రభుత్వం వెంటనే అవసరమైనంత యూరియా ఇవ్వాలని. ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి




రాకపూర్వం వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా నిర్వహిస్తామని విస్మరించింది ఇప్పటికైనా స్వామినాథ సిఫారసుల ప్రకారం వ్యవసాయం ఉత్పత్తులు కనీస మద్దతు ధరలను ఉత్పత్తి ఖర్చులకు 50% కలిపి నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల తుఫాన్ ప్రభావం వల్ల వర్షాలకు పంటలు కొట్టుకుపోయిన వారికి తక్షణమే 50 వేలు పరిహారం చెల్లించాలి.పత్తి పంటకు కనీసం మద్దతు ధరను రూ10075/-లు నిర్ణయించాలి .వ్యవసాయ ఉత్పత్తులు కనీసం మతం ధరలు చట్టాన్ని చేయాలి.నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు.అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ నాయకుడ వడ్డే వెంకటేశ్వర్లు. అఖిల భారత ఐక్య రైతు సంఘం సింగరేణి.మండల అధ్యక్షుడు పుల్లకాని సత్తిరెడ్డి అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రావుల నాగేశ్వరావు తాటిపాపారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన రిపబ్లికన్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



. ఢిల్లీలో నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ ఆర్గనైజర్ ఆంధ్ర, తెలంగాణ అబ్జర్వర్ కొంపల్లి ప్రభుదాస్ నేతృత్వంలో ఆర్.పి.ఐ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు, గుండెల దేవరాములు, పతంగి లింగయ్య మరియు బొద్దుల వెంకటేష్ కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు.నేషనల్ ఎస్సీ కమిషన్ కలిసి తెలంగాణలోని ఎస్సీలపై జరుగుతున్న దౌర్జన్యాలు దానికి తోడు అధికారుల నిర్లక్ష్య వైఖరి, ఎస్సీలపై జరుగుతున్న అన్యాయాలపై విన్నవించగా సానుకూలంగా స్పందించి, ఖమ్మం జిల్లాలో ఎస్ఎస్సి అట్రాసిటీ కేసులపై ప్రభుత్వ అధికారులు ఉన్నోళ్లపై కొమ్ము కాస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు పేదలపై జరుగుతున్న ఎస్ఎస్సి అట్రాసిటీ కేసులపై నిర్లక్ష్యంగా తప్పుడు సమాచారాలు ఇస్తూ పంపుతున్న వైనం దానిపట్ల ఆర్పిఐ పార్టీ రాష్ట్ర వర్కింగ్ నగరికంటి సంజీవరావు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనికి జాతీయ చైర్మన్ త్వరలో తెలంగాణలో రివ్యూ నిర్వహించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 09 సెప్టెంబర్ 2025

# వికలాంగులు , చేయూత పింఛన్దారుల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి ..."

## – "పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం ..."

## –కందగట్ల విజయ మాదిగ ఖమ్మం జిల్లా ఇంచార్జ్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి విజయ్ మాదిగ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈరోజు వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఇన్చార్జి కందగట్ల విజయ్ మాదిగ , ఖమ్మం జిల్లా ఎమ్మెస్పీ అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, లు వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఈరోజు కలెక్టరేట్ ముట్టడి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వేలాది మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి గారు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ఈనెల 12న ఎమ్మార్వో కార్యాలయలను దిగ్బంధం చేస్తామని ఈనెల 20వ తారీఖున ఎల్బీనగర్ నుండి మొదలుకుంటే కోదాడ వరకు ఉన్న జాతీయ రహదారిని దిగ్బంధం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు మరియు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా కోట్లు వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇంకా ముఖ్యమంత్రి పండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు ... అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ




కార్యక్రమంలో ... వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి, విహెచ్పిఎస్ జిల్లా ఇన్చార్జ్, బొజ్జ జీవరత్నం, వి హెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు, అజ్మీర భారతి నాయక్ విహెచ్పిఎస్ మహిళా అధ్యక్షురాలు జిల్లా, రేళ్ళ పుల్లమ్మ, చెరుకుపల్లి శ్రీను విహెచ్పిఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు, గుడిబండ్ల సురేష్ విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,వేముల ఉపేందర్ విహెచ్పిఎస్ గౌరవ సలహాదారులు, భూలక్ష్మి ఖమ్మం టౌన్ అధ్యక్షులు, సయ్యద్ సైదాబీ విహెచ్పిఎస్ జిల్లా నాయకులు, ఇనప ఉపేందర్ జిల్లా ఉపాధ్యక్షులు, కారుమంచి వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి, తోడేటి మల్లికార్జున్ కూసుమంచి మండల అధ్యక్షులు, కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా నాయకులు, గుంజులూరి రాంబాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, ఇరుగు ఉపేందర్ జిల్లా కార్యదర్శి, సాయి విహెచ్పిఎస్ రంగనాథ్ పాలెం మండలం, జల్లి రవి, విహెచ్పిఎస్ కొనిజర్ల మండల అధ్యక్షులు బానోతు సైదులు, ఎమ్మెస్ పి ఎమ్మార్పీఎస్ జిల్లా రాష్ట్ర నాయకత్వం కందికట్ల విజయ్ మాదిగ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తూ రు గంటి అంజయ్య మాదిగ ఎమ్మెస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కూచిపూడి సత్యం మాదిగ ఖమ్మం నగర ఇంచార్జ్ పగిడి కత్తుల ఈ దయ, తూరుగంటి రాము, బాకీ శ్రీను, గాజుల నరసింహారావు, కోళ్ల సురేష్ మంద గోపాలరావు, గోవింద సురేష్, నాగభూషణం, ముత్తారావు, ఎనుక ఎల్ బద్రం, పడిశాల నాగేశ్వరరావు, మాదాసు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మధుకి ఘనంగా నివాళులర్పించిన మండల ఆర్యవైశ్య సంఘం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలం లోని రావినూతల గ్రామానికి చెందిన ఐటీసీ సిగరెట్ కంపెనీ డీలర్ చవట మధు గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందాడు. మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడె వెంకటేశ్వరరావు, సంఘ సభ్యులతో కలిసి మధు భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధు మృదుస్వభావి అని, సహాయం చేసే మనస్తత్వం వున్న వ్యక్తి అని, తక్కువ వయసులోనే మన మధ్య నుండి దూరం కావడం బాధాకరమన్నారు. మధుకి నివాళు లర్పించిన వారిలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం పూర్ణచంద్రరావు, పల్లపోతుల వెంకట గోపాలరావు, గుర్రం వెంకటేశ్వరరావు, చెన్న సుధీర్, చెన్న సంపత్ కుమార్, చెన్న భాను ప్రకాష్, రంగా సత్యనారాయణ, రంగా జనార్ధన్, బచ్చు వెంకటేశ్వరరావు, సుగ్గల బ్రహ్మం, పబ్బతి బ్రహ్మం, మిరియాల రవి, ఇమ్మిడిశెట్టి నారాయణరావు, తెల్లాకుల శ్రీనివాసరావు తదితరులు వున్నారు.

# ట్రాఫిక్ కి అంతరాయం కలిగిన్నందున పలువురుపై కేసు

## పోలీస్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్

**రఘునాథపాలెం– సూర్య మేజర్ న్యూస్ :–**
సోమవారం అనగా ది:8.9.2025న మధ్యాహ్నం ప్రాంతంలో AITUC ANM కార్యకర్తలు తోట రామాంజనేయులు మరియు గాదే లక్ష్మీనారాయణ మరియు కొంతమంది, అదే విధంగా CPI పార్టీకి చెందిన భాగం హనుమంతరావు మరియు దండి సురేష్ మరియు కొంతమంది అదేవిధంగా MRPS కార్యకర్తలు తూరుగంటి అంజయ్య మరియు కూరపాటి సునీల్ మరియు కొంతమంది కలిసి సంబంధిత అధికారుల నుండి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా జిల్లా కలెక్టర్ ఆఫీస్ మెయిన్ గేట్ వద్ద గుమిగుడి వచ్చి పోయే ప్రజలకు మరియు వాహనాలకు ఇబ్బంది కలిగించి ఖమ్మం నుండి సత్తుపల్లి కి వెళ్లే నేషనల్ హైవే పై ట్రాఫిక్ కు అంతరాయం కలిగించినందున పై వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఈ సందర్భంగా రఘునాథపాలెం పిఎస్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ....ధర్నా చౌక్ లొ మాత్రమే ధర్నా చేసుకోవాలి కలెక్టరేట్ గేట్ ముందు ఎవరైనా ప్రజలకు మరియు అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకొంటామని రఘునాథపాలెం పిఎస్ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ అన్నారు.

# బాబీచంద్ మరణం బిఆర్ఎస్ కు తీరని లోటు

## –దశదినకర్మకు హాజరైన నివాళులు అర్పించిన ప్రముఖులు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
సెప్టెంబర్ 8 రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా మాజీ సర్పంచ్ భబీచంద్ ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, మండల అధ్యక్షులు వీరునాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, మాజీ సర్పంచ్ హరిప్రసాద్, పిన్ని కోటేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు, మాజీ ఆత్మ చైర్మన్ లక్షణ్ నాయక్ మాజీ ఎంపిటిసి జానా, మాజీ వైస్ సర్పంచ్ చిన్న నరసింహారావు,బాలాజీ.. మాజీ సర్పచుల సంఘం మరియు మండల పార్టీ తరపున 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు వెంకటేశ్వర్లు, రాంబాబు, కృష్ణ, నాగేశ్వరరావు, బాల, దేవా,కిషన్,శ్రీకాంత్, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కి భారీ షాక్... కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాట్ తగిలింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైపు చేరికలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా మండలంలో పలుచోట్ల ఆయా పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరికల పర్వం మొదలైంది. బోనకల్ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ బీసీసెల్ మండల అధ్యక్షుడు మోర్ల మహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మందా హైమావతి, మోర్ల శ్రీను, తెలుకులపల్లి సాంబయ్యలతో పాటు 70 కుటుంబాల వారు సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల తీరు మెచ్చిన ప్రజలు కాంగ్రెస్ పట్ల ఆకర్షితులవుతున్నారని అన్నారు.ప్రజా మోదమైన పాలన అందిస్తూ కాంగ్రెస్ ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. బిఆర్ఎస్ లో కీలకంగా వ్యవహరించిన నాయకులు ఆ పార్టీని వీడడం స్థానికంగా పార్టీకి కొంత నష్టమని బహిరంగ చర్చలు జరుగుతున్నాయి. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోకి మరికొన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ చేరికల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, బంధం శ్రీనివాసరావు, మోదుగు సుధీర్ , భూక్యా సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ వసతి గృహాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, గత ఎనిమిది నెలల నుండి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని మామ కన్ను ఏకలవ్య ఆశ్రమ పాఠశాల ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్యాహక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయని, ఈ ప్రభుత్వం అయినా సంక్షేమ వసతి గృహాలపై దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్, వరుణ్, పవన్ కళ్యాణ్,నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తప్పించే వరకు ఉద్యమం కొనసాగుతుంది

### ఆదివాసీ జేఏసీ నాయకులు









**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని భట్టుపల్లి సెంటర్ వద్ద గల కొమరం భీమ్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆదివాసీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుప్రీం కోర్టు లో కేసు వేసిన తెల్ల వెంకటరావు సోయం బాపురావు ఫోటోలకు పాలాభిషేకం చేసి కరకగూడెం మండలం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్న కలెక్టర్ని రోడ్డుపైనే వాహనం ఆపి జిల్లా కలెక్టర్ కి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి అనే డిమాండ్తో వినతిపత్రం సమర్పించారు.అనంతరం అక్కడి నుండి బైక్ ర్యాలీ రూపంలో కరకగూడెం మండల కేంద్రానికి చేరుకొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారామ్నాయక్ ఆదివాసీ సమాజంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్కి కూడా వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని మండల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసి సమాజ హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి వెనుకడుగు ఉండదని, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తప్పించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసు విషయంలో లంబాడి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మండల జేఏసీ ఖండించింది. వారి వైఖరికి వ్యతిరేకంగా లంబాడి నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలోమండల జేఏసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,యువత, ఆదివాసీ సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల డ్రైవర్ల నిర్లక్ష్యం...







రెండు చోట్ల ప్రమాదాలు

### అతివేగం, నిర్లక్ష్యం వల్ల తరచూ ప్రమాదాలు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో సోమవారం ఉదయం మిట్టగూడెం వద్ద, సాయంత్రం జగ్గారం గ్రామం ప్రధాన రహదారులపై వేరువేరు సంఘటనలో మిట్ట గూడ వద్ద ట్రాక్టర్, జగ్గారంలో ఆటోని డీ కొనడంతో ఒకే రోజు రెండు చోట్ల మణుగూరు, ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ప్రమాదానికి గురికావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. మండల పరిధిలో రెండు చోట్ల వేరే వేరే ప్రమాదాలలో ట్రాఫిక్ అంతరాయం కలగడంతో స్థానికులు పోలీసు అధికారులకు సమాచారం అందించడంతో ఘట్నా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ని నియంత్రించారు. ఈప్రమాదాలలో ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా, వాహనం నిలపడం వల్ల ఈ ప్రాంతంలో గతంలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు శిక్షణ పొందిన డ్రైవర్లను నియమిస్తూ తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**కొత్త ఓటర్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి**

**నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కొత్త పేర్లు చేర్పులు ఉండవు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం**



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రెండవ సాధారణ ఎన్నికలు (ఎంపీటీసీ/ జెడ్పిటిసి -2025) నిర్వహణలో భాగంగా, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారాల కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం తయారుచేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లో జాబితాను రాజకీయ పార్టీ నాయకులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,048 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,045, మహిళలు 3,43,979 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు చేసుకోవడం కోసం ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని, నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కొత్త పేర్లు చేర్పులు ఉండబోవు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఓట్లు బదిలీ చేయడం సాధ్యం కాదని తెలిపారు.ఇప్పటివరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాలు యధాతరంగా కొనసాగుతాయని, వాటిలో ఎటువంటి మార్పులు ఉండబోవని ఆయన అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ , నోముల రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి టిఎల్ఎం మేళాలో ప్రథమ స్థానంలో బోడాయికుంట పాఠశాల విజేత





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళా స్థానిక మండల విద్య వనరుల కేంద్రంలో నిర్వహించారు. మండలంలో పలు మండల పరిషత్ పాఠశాలలో అనేకమైన విన్నుతమైనటువంటి రీతిలో బోధనోపకరణాలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొమరం శాంతారావు మాట్లాడుతూ ఈ ప్రదేశంలో భాగంగా బోధన ఉపకరణాలు తయారు చేసినటువంటి ఎంపీపీఎస్ బోడాయికుంట పాఠశాల మండల ప్రథమ, ఎంపీ యుపిఎస్ పాతూరు ద్వితీయ, ఎంపీపీఎస్ ఆళ్లపల్లి తృతీయ, ఎంపీపీఎస్ వలసల్ల నాలుగో, ఎంపీపీఎస్ మర్కోడు ఐదో,ఎంపీపీఎస్ లొద్దిగూడెం,ఆరో స్థానాలలో పలు పాఠశాలలు నిలిచాయి. మండల స్థాయిలో గెలుపొందిన పాఠశాలలు జిల్లాస్థాయిలో జరిగేటటువంటి టిఎల్ఎం మేళాకు హాజరు కానున్నారని తెలిపారు. పలు పాఠశాల ఉపాధ్యాయులకు మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా హెచ్ఎం రాందాస్, అగ్గి రామకృష్ణ, శ్రీనివాసరావు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హథిరామ్, వీరన్న, బొజ్జ, సురేష్,భద్రు, వసంతరావు, రవి, హరినాథ్, ఉపాధ్యాయురాలు నారాయణమ్మ, సమ్మక్క విజయ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో అన్నప్రసాద వితరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రగ్రహణం అనంతరం సోమవారం రావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ములకలపల్లి మండలం రామచంద్రపురం గ్రామస్తులు గాజుల హైమావతి, ఖమ్మం జిల్లా యాతలకుంట గ్రామస్తులు పల్లె రామకృష్ణ– ప్రియాంక దంపతులు ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేశారు .ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ/ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# ఇల్లందులో వాడవాడలా అట్టహాసంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు






### అభిమాన నాయకుడి జన్మదిన వేడుకకు యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో రక్తదాన శిబిరం

### అభిమానులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే చేతులమీదుగా అన్నదానం నిర్వహణ

### ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం సందర్భంగా పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఇల్లందు వాడవాడలా వేడుకలు ఎంతో అట్టహాసంగా జరిగాయి. తొలుతగా పట్టణంలోని శివాలయానికి వెళ్ళిన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసారు. ఈ నేపథ్యంలో పట్టణంలోగల పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, గోవింద్ సెంటర్, గవర్నమెంట్ హస్పిటల్ సెంటర్లలో తమ అభిమాన నాయకుడి జన్మదినం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన వేడుకలలో ఎమ్మెల్యే కనకయ్య స్వయంగా పాల్గొని కేక్ కట్ చేశారు. పొద్దుటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఆంబజార్లో ఏర్పాటు చేసిన వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని నిరుపేద మహిళలకు చీరలు పంపిణి చేయటం జరిగింది. సీఎస్పీ బస్తీ నందు యూత్ కాంగ్రెస్ ఈసం లక్ష్మణ్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వేడుకలలో మున్సిపాలిటి, గ్రామపంచాయితి మహిళ సోదరిమణులకు చీరలు, టౌన్ ఆటో సోదరులకు ఖాకి చోక్కాలు జన్మదిన కానుకగా ఎమ్మెల్యే పంపిణి చేసి, జన్మదిన వేడుకలకు హజరైన కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని కనకయ్య స్వయంగా వడ్డించారు. అదేవిధంగా ఇల్లందు మండలంకు చెందిన మైనార్టీ సోదరిమణులకు మైనార్టీ పథకం క్రింద మంజూరయిన కుట్టుమిషన్లను ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణి చేసారు. అనంతరం ఎమ్మెల్యే స్వగ్రామం నందు ఇల్లందు డివిజన్ డీఎస్పీ, సీఐలు, ఎస్సైలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో వేడుకల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..తన జన్మదిన వేడుకలను ఇల్లందు వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరిపి నాపై ఇంతటి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులిసైదులు, మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, ఏఎంసీ చైర్మెన్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండలరాము, నాయకులు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, బొల్లి రాజు, ఈసం లక్ష్మణ్, జాఫర్, జాని, నందకిషోర్, గందె సదానందం, సుదర్శన్ కోరి, మున్సిపాలటి మాజి వైస్ చైర్మెన్ జానిపాషా, ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్నరంజిత్, నిర్మల, శ్రీనివాస్, గోచికోండ శ్రీదేవి, సత్యనారాయణ, పింగళి నరేష్, హరినాథ్ బాబు, రమేష్ గౌడ్, మేకల శ్యాం, అనసూర్య, మండల నాయకులు పూనెం సురేందర్, కాకటి భార్గవ్, చెన్నూరి శ్రీను, చెన్నూరి క్రిష్ణ, పాయం క్రిష్ణ ప్రసాద్, కిన్నెర నర్సయ్య, బండి ఆనంద్, అరెం కిరణ్, కల్తీ పద్మ, పాయం లలిత, బానోత్ శారద, ఎట్టి హరిక్రిష్ణ, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోకటి సురేష్ పార్థివదేహాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నేతలు

### నివాళులర్పించిన గిరిబాబు,బానోత్ మంజుల,చంద్రావతి




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పాపకొల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ గుండెపోటుతో ఆదివారం మరణించారు. ఆయన మరణించిన సమాచారం అందుకున్న భారత రాష్ట్ర సమితి వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, లకావత్ గిరిబాబు, బానోత్ మంజుల పాపకొల్లు లోని సురేష్ నివాసానికి వెళ్లి భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ భూక్యా కళావతి, మండల అధ్యక్షులు, సోసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, రెడ్డిబోయిన రాము, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, మండల నాయకులు దుద్దుకూరి నాగేశ్వరావు, యదలపల్లి వీరభద్రం, భూక్యా సేవ్యా,యల్లంకి నాగేశ్వరావు, మార్కాపూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కోరంను సన్మానించిన సీనియర్ సిటిజన్స్



**ఇల్లందు, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య 63 వ జన్మదిన సందర్భంగా స్థానిక సీనియర్ సిటిజన్స్ ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా శాలువా బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ మరియు అంబేద్కర్ సంఘం నాయకులు మోజెస్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గానికి కోరం కనకయ్య చేసిన సేవలను కొనియాడారు. ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని పోయిన కోరం రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని మోజెస్ ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని ధ్యేయంగా పెట్టుకుని పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మళ్లీ ప్రజలు ఆదరిస్తారని ఆయన అన్నారు.

# అజ్ఞానాన్ని పారద్రోలేది ఉపాధ్యాయుడే





### నూతన టీచర్ల పనితీరు భేష్

### కస్తూర్బా లో మండల స్థాయి టిఎల్ఎం మేళ

### ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి వెలుగు బాటలో నడిపే శక్తి ఉపాధ్యాయుడికే ఉన్నదని చర్ల మండల విద్యాశాఖాధికారి పివి రమణ అన్నారు.సోమవారం చర్ల మండలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు.ఈ మేళాకు మండలంలోని కుదునూరు, చిన్న మిడిసిలేరు, తేగడ, గర్ల్స్ హైస్కూల్, గవర్నమెంట్ హైస్కూల్ కాంప్లెక్స్ ల పరిధిలోని అన్ని పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హాజరై తాము తయారు చేసిన బోధనోపకరణాలు ప్రదర్శించారు.అన్నింటిలో ఉత్తమంగా ఉన్న భోధనోపకరణాలను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పివి రమణ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్ధమయ్యేందుకు భోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయన్నారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అందరి మన్ననలు పొందేది ఉపాధ్యాయ ఉద్యోగమేనని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు బడుల్లోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఏజన్సీ ప్రాంతంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ వాగులు వంకలు దాటుకుంటూ ఎటువంటి రిమార్క్ లేకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మండలంలో ఎక్కువ మంది కొత్త ఉపాధ్యాయులే ఉన్నారని వారందరూ ఎంతో ఉత్సాహంగా తమ తమ విధులను నిర్వర్తిస్తున్నారని కొత్తగా వచ్చిన టీచర్లకు కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఈ మధ్యకాలంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఆర్ వి చక్ర కుమారి, జవ్వాది నరేంద్రబాబు, కుప్పా రాజారావులను ఘనంగా సన్మానించారు. వారి స్ఫూర్తితో ఏజెన్సీలో ఉత్తమ విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చిట్టిబోతుల వేణుగోపాల్, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తుర్రం జ్యోతి, పరిటాల పద్మావతి, గుర్రం సామ్రాజ్యం, శ్రీరాముల సాంబమూర్తి, చింతా రామ్మోహన్ రావు, కల్లూరి రాజారావు, కే కోటేశ్వరరావు, దేశ అమ్మాజీ, రాంబాయి, సకినం బాలకృష్ణ లను ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ సత్కారం తమ బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏక్తా హౌస్‌లో కోరం కనకయ్యకు ఘన సన్మానం



**ఇల్లందు ఆర్‌సి.సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ కు చెందిన ఏక్తా హౌస్ లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదినం సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలు,బొకేలతో ఎమ్మెల్యేను ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఏరియా మాజీ ఉపాధ్యక్షులు కల్లెం కోటిరెడ్డి,హౌస్ సభ్యులు ఎస్.కె గౌస్, కోడి రాజేందర్, మునాఫ్, కోటగిరి రాజు తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు నియోజక వర్గ అభివృద్ధి ప్రదాతగా ఘోరం కనకయ్యను అభివర్ణించారు. ఇందిరమ్మ రాజ్యంలో నియోజకవర్గం మూడు పువ్వులు ఆరు కాయలుగా వేరజిల్లాలని వారు ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ సరోజ, రాంజీ దంపతులు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య 63వ జన్మదినాన్ని పురస్కరించుకొని కోయగూడెంలోని వారి నివాసానికి వెళ్లిన ఇల్లందు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాదావత్ సరోజా–రాంజీ దంపతులు ఎమ్మెల్యే కనకయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి పరితపిస్తూ అహర్నిశలు కృషిచేస్తున్న మాప్రియనేత ఎమ్మెల్యే కనకయ్య నిండునూరెళ్ళు ఆరోగ్యంగా సంతోషంగా ఉండి ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

సూర్య www.suryaa.com

మంగళవారం 9, సెప్టెంబర్, 2025

## సొంతజిల్లాలకువెళుతున్నజిపిఓలకు సన్మానం




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్స్ గా పని చేస్తూ జి పి ఓలుగా వారి సొంత జిల్లాలకు వెళుతున్న రాజశేఖర్, వీరాస్వామి, వెంకటేష్, అరుణ, శిరీష,విజయ, ప్రసాద్ ఉద్యోగులను తహసీల్దార్ లంకపల్లి వీరభద్రం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడారు. టేకులపల్లి మండల కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉద్యోగులు, తమ సొంత జిల్లాలో తమ పరిధిలో ఉన్నంతవరకు పని చేస్తూ ప్రజలకు దగ్గరగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తెగల మధ్య గొడవలను తెరదించాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** గిరిజన తెగల మధ్య గొడవలను తిరగించాలని లంబాడి జేఏసీ నాయకులు సోమవారం ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సేవా గడ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహంకు వినతి పత్రంను అందజేసి పలువురు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు గిరిజన తెగల మధ్య నెలకొన్న గొడవలను రాష్ట్ర ప్రభుత్వం తిరగించాలని, 1976లో చేర్చబడ్డ ఎస్టీ ఉప తెగలు (లంబాడి, ఎరుకల, యానాది, ఆంద్) పేర్లను సుప్రీంకోర్టుకు సమర్పించాలని కోరారు. రాజకీయ లబ్ధి కోసమే లంబాడి, గోండు, కోయ తెగల మధ్య చిచ్చు పెడుతున్నారని వారి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర జాక్ నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, గుగులోతు రాజేష్ నాయక్, కిసన్ నాయక్, బానోత్ రామా నాయక్, మాలోత్ సురేందర్ నాయక్, బోడ పుణ్య నాయక్, భూక్య పాపా నాయక్, బాదావత్ సురేష్ నాయక్, సైదులు నాయక్, రమేష్ నాయక్, కిషోర్ సింగ్ నాయక్, హతిరాం నాయక్, మంగీలాల్ నాయక్, గణేష్ మహారాజ్, కిషన్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు వసతిగృహం

### శంకుస్థాపన చేసిన డాక్టర్ ఆర్. ఉమారెడ్డి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోనీ కృషి విజ్ఞాన కేంద్రం ( కె వి కె)లో రైతు వసతి గృహంకు మధ్య తెలంగాణ మండలపు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం వరంగల్ అధిపతి డాక్టర్ ఆర్.ఉమారెడ్డి సోమవారం శంకుస్థాపన చేసారు. అనంతరం ఉమా రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐసిఏఆర్ ఏటిఏఆర్ఐ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కెవికె భద్రాద్రి కొత్తగూడెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి.భరత్ ఆధ్వర్యంలో డాక్టర్ నీలం హేమ శరత్ చంద్ర విస్తరణ శాస్త్రవేత్త, బి శివ ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త, కెవికె సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి భరత్ రైతు వసతిగృహం భవిష్యత్తులో జరిగే వివిధ శిక్షణ, నైపుణ్య కార్యక్రమాలకు రైతులకు ఈ వసతి గృహం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఫామ్ మేనేజర్ సతీష్ కుమార్, సిబ్బంది నాగేశ్వరరావు, రవీందర్, మార్కండేయ, రఫీ, శ్రావణి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే కోరం జన్మదిన వేడుకలు







**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం సందర్భంగా ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఇల్లందు ఏరియా ఆసుపత్రి, జేకే సివిల్ డిపార్ట్మెంట్ అసంఘటిత కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వేడుకలను వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జేవీ, కాంగ్రెస్ నాయకులు సాంబమూర్తి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది, జేకే అసంఘటిత కార్మికులు అధికసంఖ్యలో హాజరయ్యారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదినం ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు గోచికొండ సత్యనారాయణ అధ్యక్షతన ఎమ్మెల్యే కనకయ్య జన్మదిన వేడుకలు సంఘం కార్యవర్గసభ్యుల మధ్య ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కిరీటం బహుకరించిన పద్మశాలి సంఘం నేతలు శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోచికొండ సత్యనారాయణ, కార్యవర్గం సిరిమల్లె రాజు, నరసింహరావు, జోగు సతీష్, మొగ్గలా శ్యాంకిరణ్, కర్నాటి వెంకటరాజు, రామ్మూర్తి, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి జి. మంజుల అధ్యక్షతన సోమవారం ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్ హాజరై మండలంలోని వివిధ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ భవిష్యత్ నిర్మాణ శిల్పులని, వారి సేవలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో అనంతారం కాంప్లెక్స్ నుండి జె. వెంకటేశ్వర్లు (పి ఎస్ హెచ్ ఎం ), ఎంపీపీ ఎస్ అనంతరం సిహెచ్. వసంతరావు (ఎస్ ఏ), జెడ్ పి హెచ్ ఎస్ అనంతారం బి. భావ్ సింగ్ (ఎస్ జిటి), ఎంపీపీ ఎస్ చిలకల గుంపు వై. రాధ (ఎస్జిటి), జిపిఎస్ గొల్లగూడెం, భట్టుపల్లి కాంప్లెక్స్ నుండి జి. శ్వేత (పిఎస్ఎం ఎస్), ఎంపీపీఎస్ ఎస్. భట్టుపల్లి, వి. సుజాత దేవి (ఎస్ఏ), జెడ్ పిహెచ్ఎస్ భట్టుపల్లి, కె. అశోక్ (ఎస్జిటి), ఎంపీపీ ఎస్ మద్దెలగూడెం, బి. రమేష్ (ఎస్జిటి), ఎంపీపీ ఎస్ వీరాపురం, అదేవిధంగా కరకగూడెం కాంప్లెక్స్ నుండి ఎస్. సరోజిని (ఎల్ ఎఫ్ఎల్ హెచ్ఎం), ఏపిఎస్ చిరమళ్ళ, వై. సాయన్న (ఎస్ఏ), ఏ హెచ్ ఎస్ చిరమళ్ళ, ఎస్. స్రవంతి (ఎస్ ఏ), జెడ్ పి హెచ్ ఎస్ కరకగూడెం, డి. ప్రవీణ (ఎస్ ఏ ), కే జి బి వి కరకగూడెం, ఏ. రవీందర్ (ఎస్జిటి), జిపిఎస్ అరెం వారి గుంపు,ఆర్. కృష్ణవేణి (ఎస్జిటి), ఎంపీపీ ఎస్ పోలకమ్మ తోగు, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు బి. వీరన్న (పిఎస్హెచ్ఎం), ఎంపీపీ ఎస్ రేగళ్ల, కె. సూర్యనారాయణ (ఎస్జిటి), ఎంపీపీ ఎస్ చిలకల గుంపు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దేవర వరప్రసాద్ కుమార్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు,ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21, వ తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో - 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ తో పాటు ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత ఈ రంగంలో మంచి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఐ టూల్స్ వలన ఫోటో గ్రఫీ రంగంలో కూడా మార్పులు వచ్చాయని దీనికి అనుగుణంగా ఫోటో గ్రాఫర్ లు మెలుకువలు నేర్చుకోవాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నుంచి డ్రోన్ టెక్నలిజీ పై నేర్చుకోవాలని ఎవరికైనా ఉత్సాహం ఉంటే ప్రభుత్వం తరపున ట్రైనింగ్ ఇప్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదే విధంగా ఫోటో గ్రాఫర్ లకు అవసరమైన వర్క్‌షాప్ లు నిర్వహించాలను కుంటే ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు జిల్లపెల్లి నాగరాజు, కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి తెలంగాణ శంకర్, కోశాధికారి గాయత్రి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ వలీ, నామా నరేష్, హరి నారాయణ , రవికుమార్, కార్తీక్, స్థానిక ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

## నూతన సింగరేణి డైరెక్టర్‌కు సన్మానం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నూతన డైరెక్టర్ గా నియమితులైన మోకాళ్ళ తిరుమలరావు నుకొత్తగూడెం నివాసంలో తెలంగాణ ఏటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు శాలువాతో సోమవారం సన్మానించారు. టేకులపల్లి లో ఆయన మాట్లాడారు. మోకాళ్ళ తిరుమల రావు తమ ఆదివాసీ నుండి కంపెనీ చరిత్రలో, మొట్ట మొదటి కంపెనీ డైరెక్టర్ స్టేజిలో పదోన్నతిపొందిన వ్యక్తి కావటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు కంపెనీ పేరుప్రతిష్టలు సాధిస్తారని, మనసుపూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో పాయం ఆనందరావు, కుంజ కృష్ణ చాపల రమేష్ బాబు,గోగ్గల నాగేశ్వరావు, మోకాళ్ళ మోహనరావు, రాంబాబు, మాడే బుచ్చయ్య, కల్తీ రామకృష్ణ, సనప .కోటేశ్వరరావు, రాంప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి



**జిల్లా ఇన్చార్జి మంద వెంకటేశ్వర్లురావు**

**రవి ఆధ్వర్యంలో కలెక్టరెట్ ముట్టడి**

**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జి మంద వెంకటేశ్వర్లు రావు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరెట్ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జి మంద వెంకటేశ్వర్లు రావు మాదిగ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు భాగంగా వృద్దులకు రూ 4వేలు, దివ్యాంగులకి రూ 6వేలు పెంచుతామని ఎన్నికల హామీలు ప్రకటన చేశరని, 22 నెలలు అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీటిపై నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. లక్షల మందికి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవడానికి తక్షణమే ఆసరా పింఛన్లు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులకు అందజేయాలని డిమాండ్ చేసారు. రాబోయే ఎన్నికల్లో వామపక్షాలు పార్టీలు ప్రతిపక్ష పార్టీలు అన్ని మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బూటి నరేష్ , వికలాంగుల విభాగ మహిళా అధ్యక్షురాలు బోడ ఆమని, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దామర్ల సర్వేశ్ , బానోత్ సునీత, అన్నా సత్తిబాబు, సాయి చైతన్య, సోమయ్య, సారథి, కృష్ణ, గురునాథం, రమణయ్, రజిత సమ్మక్క, లత, సుహాసిని, నవీన్, కుమారి, నాగలక్ష్మి, హుస్సేన్, రాంబాబు, శ్రీహరి, ఫకీరయ్య, ఈశ్వరయ్య, అశోక్, శీను, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 99ని సవరించే వరకు పోరాటం ఆగదు

**మాలలకు అన్యాయం చేస్తే తగిన గుణపాఠం చెప్తాం...**

**రోస్టర్ పాయింట్ 22 నుంచి 16 వరకు తగ్గించాలి...**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి విజయవంతం....**

**జాతీయ మాల మహానాడు జిల్లా నాయకులు.**



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేయర్ న్యూస్) –** మాల విద్యార్థులకు, ఉద్యోగులకు తీరని అన్యాయం చేస్తూ, వారి భవిష్యత్తుకు అంధకారంగా మారిన జీవో నెంబర్ 99 ని సవరించే వరకు మాలల పోరాటం ఆగదని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి వెల్లడించారు. మాలలకు తీరని అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 99 ని సవరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అసాద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ముట్టడించి, ఎమ్మెల్యే పీఏకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల రమణమూర్తి మాట్లాడుతూ మాలల భవిష్యత్తుని అంధకారంగా మార్చే జీవో నెంబర్ 99 ని సవరించాలని, రోస్టర్ పాయింట్ 22 నుంచి 16కు తగ్గించాలని డిమాండ్ చేశారు. మాలలకు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఏడెల్లి గణపతి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి, సింగరేణి మాజీ జీఎం సెనగ వెంకటేశ్వర్లు, నాయకులు సెనగ రామచంద్రావు, సెనగ ప్రభాకర్, జెట్టి మోహన్, మెల్లం పురుషోత్తం, జింజర్ల కృష్ణమూర్తి, కూరపాటి దాసు, దార్ల లక్ష్మి, డాక్టర్ శేషగిరిరావు, బర్ల వెంకటరత్నం, గొర్రె ముచ్చు సుధాకర్, కర్లపూడి సుందర్ పాల్, రాస మల్ల నరసయ్య, కౌటూరి ఈశ్వరయ్య, గడ్డం రాజేందర్, పుట్టి శ్రీనివాస్, కమలాకర్, మంద రమేష్, నక్క నరసింహారావు, శ్యామ్, గుజ్జ కిరణ్ కుమార్, ఉండేటి దేవరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక యోగ శిక్షణ





**ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జీఎం**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలో రుద్రంపూర్ లోని ప్రగతి వనంలో యోగ శిక్షణ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు , కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి అతిథులుగా పాల్గొని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రగతి వనంలో యోగ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగా లాన్ వద్ద అనుభవజ్ఞులైన యోగ శిక్షకురాలు మాధురి చే ఈ శిక్షణను తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం యోగా లాన్ ప్రగతి వనంలో జరుగుతాయని కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరారు. యోగ శిక్షణ నిర్వహణ ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు, శారీరక, మానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి,ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుందన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక శ్రేయస్సు కోసం యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితంలో ప్రస్తుత పరిస్థితులలో యోగా నిత్యవసర మార్గం అవుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు యోగాకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగపరుచుకోవాలని వారి ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.

# ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీలను పరిశీలించిన అదనపు కలెక్టర్ విద్యచందన

**మొక్కల సంరక్షణ చేపట్టాలని అధికారులకు ఆదేశం**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పలు గ్రామాల పరిధి ఎవెన్యూ ప్లాంటేషన్ నర్సరీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సోమవారం పరిశీలించారు. జూలూరుపాడు, వెంగన్నపాలెం, వినోబా నగర్, పడమటి నరసాపురం, మాచన్నపేట గ్రామాలకు ఇరువైపులా ఉన్న ఎవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నర్సరీలో పెంచిన మొక్కలను తనిఖీ చేసారు. అనంతరం అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కల సంరక్షణ చేపట్టాలని, నర్సరీల్లో మొక్కల పెంపకంపై బాధ్యతాయుతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి కుమార్, పంచాయతీ కార్యదర్శి రవి,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రం తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో పట్టుబడిన నిషేధిత గంజాయి

**మాచిన పేట వద్ద వాహనాన్ని అదుపులో తీసుకున్న పోలీసులు**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ నిషేధిత అక్రమ గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సోమవారం జూలూరుపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మండలంలోని మాచిన పేట గ్రామం వద్ద జూలూరుపాడు పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా అనుమానస్పదంగా వస్తున్న ఓ వాహనాన్ని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా నిషేధిత గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వాహనంలోని వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పూర్తి వివరాలను వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలో సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం.ఎం షాలెం రాజుఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా రాంపురం గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు సోమవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహనా, వారి బృందం వారిచే మెడికల్ క్యాంపుకు హాజరుయిన 50 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి. ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, రాంపురం గ్రామ సెక్రెటరీ డి. లలిత, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.